ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

## వరదల నష్టాన్ని అంచనా వేసి పంపండి

కలెక్టర్లను ఆదేశించిన సిఎస్

హైదరాబాద్,నవంబర్ 1 ముఖ్యమంత్రి ఆదేశాల కనుగుణంగా మొంథా తుఫాన్ ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో నేడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

SUNDAY 02ND NOVEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 212 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 02 నవంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 212 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# నిరుద్యోగులకు ఆశ చూపి
# పదేళ్ళు భోగం

- అహనా పెళ్ళంట సీన్ బిఆర్ఎస్‌దే
- ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా నడిపిన చరిత్ర
- బిఆర్ఎస్,బిజెపిలది లోపాయకారి ఒప్పందం
- కెటిఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన పిసిసి చీఫ్



**హైదరాబాద్, నవంబర్ 1**అక్షరం న్యూస్) అహనా పెళ్ళంట మాట బీఆర్ఎస్ పార్టీకి సరిగ్గా సరిపోతుందని కౌంటర్ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చారు.సినిమాలో మాదిరి కోడిని వేలాడదీసి ఆశ చూపినట్లు నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపి.. కేబినెట్‌లో ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా ప్రభుత్వం నడిపిన నీచ చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అని దుయ్యబట్టారు. ఈమేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లేనని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందంలో భాగంగానే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లు గెలవడానికి బీఆర్ఎస్ సహకరించిందని ఆరోపించించారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ రుణం తీర్చుకోవడానికి బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని దుయ్యబట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి నిర్ణయంలో గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ పాత్ర ఉందని ఆరోపించారు. రాష్ట్రపతి అధ్యక్ష పదవిని నుంచి మొదలుకొని ట్రిపుల్ తలాక్ వరకు బీజేపీకి కేసీఆర్ మద్దతు ఇచ్చారని అన్నారు. డబ్బుతో ఓట్లను కొలవడమనేది అనైతిక చర్య అని పేర్కొన్నారు. కాంగ్రెస్ వాళ్ళు ఇచ్చే రూ.5 వేలు తీసుకోండి.. బీఆర్ఎస్ పార్టీకి ఓటేయండి? అంటూ కేటీఆర్ మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ తక్షణమే కేటీఆర్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మెజార్టీ అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేసి ఓట్లు అడుగుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని అమాయకులైన నిరుద్యోగులను బలిగొన్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని ఫైర్ అయ్యారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబంలో వారికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని

మిగతా 2వ పేజిలో..



## కారు షెడ్డుకు పోయింది

### బిల్లా రంగాలు ఆటో ఎక్కారు.. బోరబండలో సిఎం రేవంత్ కార్నర్ మీటింగ్

**హైదరాబాద్,నవంబర్ 1**అక్షరం న్యూస్) జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో రెండోరోజు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా అభివృద్ది తదితర అంశాలతో పాటు బిఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. బోరబండలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అజారుద్దీన్ ను మంత్రి చేసి మాట నిలబెట్టుకున్నానని అన్నారు. కారు షెడ్డుకు పోయింది, బిల్లా రంగాలు ఆటోల్లో తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. పీజేఆర్ చనిపోతే ఏకగ్రీవానికి బీజేపీ, బీఆర్ఎస్ ఎందుకు సహకరించలేదని ప్రశ్నించారు. ఈ దుష్ట సంస్కృతికి తెర లేపిందే బీఆర్ఎస్ కాదా అని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే చనిపోతే ఎన్నికలు తీసుకొచ్చిన కసాయే కెసిఆర్ అని అన్నారు. బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో సెంటిమెంట్ రాజేయాలని చూస్తోందని

మిగతా 2వ పేజిలో..

## రాయ్‌పూర్ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రిని సందర్శించిన మోడీ



రాయ్‌పూర్, నవంబర్ 1అక్షరం న్యూస్)ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయ్‌పూర్ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రిని శనివారం ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించారు. బిల్ కౌంటర్ ఊసేలేని ఆస్పత్రులుగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన శ్రీ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రులలో ఒకటైన ఆసుపత్రి ఇది. ఈ సందర్భంగా చిన్నపిల్లల గుండె సంబంధ శస్త్రచికిత్సలకు ప్రత్యేకమైన ఈ ఆస్పత్రిలో ఆపరేషన్లు పూర్తయి ఆరోగ్యంగా ఉన్న చిన్నారులతో

మిగతా 2వ పేజిలో..

## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

### ముంబైకి దారిమళ్లించిన పైలట్

**హైదరాబాద్,నవంబర్ 1**అక్షరం న్యూస్) ఇండిగో విమానాలకు తరచుగా బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపుతోంది. ఇటీవల కాలంలో ఇండిగో విమానంలో బాంబులు ఉన్నట్లు బెదిరింపు మెయిల్స్ రావడం.. ఆ తరువాత అదంతా ఫేక్ అని తేలడం జరుగుతూనే ఉంది. తాజాగా మరోసారి ఇండిగో విమానంలో బాంబు ఉన్నట్లుగా వచ్చిన మెయిల్ ఆందోళన కలిగిస్తోంది. శనివారం జెడ్డా నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో సెక్యూరిటీ అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. శంషాబాద్ విమానాశ్రయానికి రావాల్సిన విమానాన్ని ముంబాయి ఎయిర్ పోర్ట్‌కు దారి మళ్లించారు. బాంబు బెదిరింపు మెయిల్‌పై పోలీసులకు సెక్యూరిటీ అధికారులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గత నెలలో కూడా ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు వచ్చిన విషయం తెలిసిందే. దుబాయ్ నుంచి మంగళూరు బయలుదేరిన ఇండిగో విమానం బాత్రూంలో బాంబు బెదిరింపు ఉన్న సందేశాలను ప్రయాణికులు గుర్తించి.. సిబ్బందికి తెలియజేశారు. వెంటనే అలర్ట్ అయిన

మిగతా 2వ పేజిలో..

# శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో ఘోరం

- 9మంది మృతి..పలువురికి గాయాలు

- స్థానిక వేంకటేశ్వరాలయంలో తొక్కిసలాట
- ఏకాదశితో భారీగా తరలివచ్చిన భక్తులు
- 9మంది మృతి..పలువురికి గాయాలు
- క్షతగాత్రలను ఆస్పత్రికి తరలించి చికిత్స
- ఘటనపై తీవర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు
- కాశీబుగ్గకు చేరుకున్న మంత్రి అచ్చన్నాయుడు





శ్రీకాకుళం,**నవంబర్ 1**అక్షరం న్యూస్) శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో ఘోరం జరిగింది. కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు మృతి చెందారు. కార్తీక మాసం ఏకాదశి శనివారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. ఈ సమయంలో అకస్మాత్తుగా జనసందోహం పెరగడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ తొక్కిసలాటలో పలువురు భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో ఆలయ పరిసరాల్లో తీవ్ర ఉద్రిక్తత కొనసాగుతుంది. పోలీసులు సంఘటన జరిగిన ఆలయానికి చేరుకుని పరిస్థితిని నియంత్రించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై జిల్లా అధికారులు సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఆలయ భద్రతా ఏర్పాట్లలో నిర్లక్ష్యం ఉందా అనే దానిపై కూడా దర్యాప్తు కొనసాగుతుంది. ఈ తొక్కిసలాట ఘటనపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆరా తీశారు. అయితే, తిరుమలలో దర్శనం కాలేదని సొంతంగా పండా కుటుంబం పదేళ్ల క్రితం 12 ఎకరాల భూమిలో ఈ కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి

మిగతా 2వ పేజిలో..

## నేను తెలంగాణ ప్రజల బాణాన్ని

2వ పేజిలో..

# నలంద ఇన్స్టిట్యూషన్స్ లో ఘనంగా ఫ్రెషర్స్ డే నిర్వహణ

- ఘనంగా నిర్వహించిన కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ
- ప్రతి విద్యార్థి విద్యపై మక్కువతోనే అత్యున్నత స్థానానికి ఎదగాలి: సమ్మి గౌడ్ చిలువేరు
- ముఖ్య అతిథిగా హాజరైన చిలువేరు సమ్మయ్య గౌడ్




మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 1/మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ, పారామెడికల్ కాలేజ్ విద్యార్థుల ఫ్రెషర్స్ డే శనివారం ఆర్ధి గార్డెన్ లో కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరైనారు. ఈ సందర్భంగా డోలి సత్యనారాయణరావు మాట్లాడుతూ డిగ్రీ ప్రధమ విద్యార్థులకు వెల్ కమ్ తెలియజేస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు విద్యపై ఏ విధంగా ఇష్టాన్ని ఏర్పరచుకొని అత్యున్నత స్థానాన్ని అధిరోహించడానికి విద్యాపరంగా ఏ విధంగా చదవాలో తెలుపుతూ ప్రతి ఒక్క విద్యార్థి విద్యతోనే తన జీవితంలో ఉన్నత స్థానాన్ని చేరడానికి కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఫ్రెషర్స్ డే శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థులందరూ వారు అనుకున్న స్థానాన్ని చేరాలంటే చదువుతోపాటు సంస్కారాన్ని అలవర్చుకొని ముందడుగు వేయాలని అన్నారు అదేవిధంగా వారి తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి మెదులుకోవాలని ఒక లక్షయాన్ని ఏర్పరచుకొని దాన్ని సాధించే విధంగా ముందుకు సాగాలని జీవితంలో ప్రతి విద్యార్థి తన కుటుంబంతో పాటు సమాజ శ్రేయస్సుకు పాటుపడే విధంగా అత్యున్నత స్థానాలను చేరడానికి తన ఉన్నతమైన విద్యా దోహదపడుతుందని అన్నారు చదువు ప్రతి విద్యార్థికి సంపాదనే కాకుండా నిరుపేదల కు అండగా నిలబడే విధంగా మీ చదువులు ఉపయోగపడాలని అన్నారు. మీరు చదువుతున్నటువంటి నలంద డిగ్రీ పారామెడికల్ కాలేజీలకి ఇంకా అత్యున్నతమైన గుర్తింపును తెచ్చే విధంగా మంచి ర్యాంకులు సాధించి మీ తల్లిదండ్రులకు,మీ కరస్పాండెంట్ కి,మీ ఉపాధ్యాయులకు, మంచి పేరు తేవాలని అన్నారు. అనంతరం కళాశాల యజమాన్యం వచ్చిన అతిథులను శాలువాలతో సత్కరించి వారి అమూల్యమైన మాటలను విద్యార్థులకు అందజేసినందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలడైరెక్టర్ శ్రీమతి డోలి సాధన సత్యనారాయణ,వై కృష్ణ ప్రసాద్, గర్ల్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సాధానందం, బుర్ర గోవర్ధన్,తెలంగాణ ఉద్యమకారులు చాగంటి కిషన్, రచయిత, ఉపాధ్యాయులు మల్లేశం,కళాశాల యజమాన్యం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 15వ తేదీన జరగనున్న లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

- పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ భాద్యతగా పనిచేయాలి...
- భాదితులకు న్యాయం చేకూర్చడమే లక్ష్యంగా పనిచేయాలి జిల్లా :ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్01/ అక్షరం న్యూస్బీ భాదితులకు న్యాయం చేకూర్చడమే లక్ష్యంగా పనిచేయాలనీ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లాలోని పోలీస్ అధికారులు మరియు కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ తో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ పోలీస్ అధికారులు, సిబ్బంది భాద్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాజీపడదగిన కేసులలో ఇరు వర్గాల వారి నిర్ణయాలతో కొన్ని కేసులను ఈ నెల 15వ తేదీన జరగనున్న స్పెషల్ లోక్ అదాలత్ నందు పరిష్కరమయ్యేలా కృషి చేయాలని సూచించారు. చిన్న చిన్న విషయాలకు కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరగడం కన్నా రాజీ పడటమే ఉత్తమమని కక్షిదారులకు వివరిస్తూ అట్టి కేసులను పరిష్కారం దిశగా తీసుకెళ్లాలని తెలిపారు. క్రిమినల్ కేసుల్లోని నిందితులకు కేసుల తీవ్రతను బట్టి త్వరితగతిన శిక్షలు పడేలా చేసి కన్విక్షన్ రేటును పెంచాలని కోరారు. ఎప్పటికప్పుడు కేసుల పురోగతిని పరిశీలిస్తూ వాటి పరిష్కారానికి ఏ విధమైన చర్యలు చేపట్టాలో ఉన్నతాధికారుల సలహాలతో ముందుకెళ్లాలని సూచించారు. భాదితులకు న్యాయం చేకూర్చడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కేసుల పరిష్కారం విషయాలలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్, ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి,సీఐ శ్రీనివాస్ మరియు జిల్లాలోని సీఐలు,ఎస్సైలు,కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.




# నిరుద్యోగులకు ఆశ చూపి పదేళ్ళు భోగం

మొదటిపేజీ తరువాయి... మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గత ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సాయం చేసిందని.. ఆ రుణాన్ని బీజేపీ ఇప్పుడు తీర్చుకుంటుందని ఆరోపించారు. అందుకే జూబ్లీహిల్స్ ఎన్నికలో బీజేపీ డమ్మీ క్యాండిడేట్ ను పెట్టిందని విమర్శించారు. యూసుఫ్ గూడలో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో ఆయన బీజేపీ, బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఫేక్ హామీలతో మోసం చేసిందని అన్నారు. ఎంతమందికి రేషన్ కార్డులు ఇచ్చారో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 4 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పారు. ఐదేండ్లు మీ మంత్రి వర్గంలో మహిళా మంత్రి ఎందుకు లేరో చెప్పాలని ప్రశ్నించారు. రెండు పార్టీల మధ్య ఉన్న లోపాయి కారి ఒప్పందంతోనే బీజేపీ డమ్మీ అభ్యర్థిని పెట్టిందని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తే విమర్శిచడేంటని మండిపడ్డారు.

# కారు షెడ్డుకు పోయింది

మొదటిపేజీ తరువాయి... అన్నారు. పదేళ్లు బీఆర్ఎస్ వ్యక్తి ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్నా సమస్యలు ఎందుకు పరిష్కారం కాలేదో ఆలోచించండని సీఎం రేవంత్ అన్నారు. తాడు బొంగరం లేని బీజేపీ ఇక్కడ అభివృద్ధి చేస్తామని అంటోందని ఎద్దేవా చేశారు. బోరబండలో అడిగినోళ్లందరికి రేషన్ కార్డులు ఇచ్చామని.. ఆడబిడ్డలకు ఫ్రీ బస్సు ఇస్తే బీఆర్ఎస్ కు కడుపు మండుతోందని.. ఆడబిడ్డలు పైసా లేకున్నా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని అన్నారు సీఎం రేవంత్. 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే.. ఐదేళ్లు మహిళా మంత్రి లేదని.. తాము అధికారంలోకి రాగానే ఇద్దరు మహిళలను మంత్రులను చేశామని అన్నారు సీఎం రేవంత్. మాగంటి గోపినాథ్ ఎప్పుడైనా అసెంబ్లీలో ప్రజాసమస్యలు ప్రస్తావించారా అని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారం కావాలంటే నవీన్ యాదవ్ ను గెలిపించాలని అన్నారు సీఎం రేవంత్. సిఎం వెంట ప్రచారంలో నవీన్ యాదవ్, మంత్రి అజారుద్దీన్ ఉన్నారు.

## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

మొదటిపేజీ తరువాయి.. విమానాశ్రయ సిబ్బంది.. విమానం మొత్తాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని.. అందంతా ఫేక్ అని నిర్ధారణ కావడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. కాగా.. ఇండిగో విమానాలకు పదే పదే ఇలాంటి బెదిరింపులు రావడంపై అధికారులు సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రయాణికులు భావిస్తున్నారు. ఫేక్ ప్రచారం చేస్తున్న ఆకతాయిలను వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. తరచూ ఇలాంటి సందేశాలతో భయాందోళనకు గురవుతున్నట్లు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## రాయ్‌పూర్ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రిని సందర్శించిన మోడీ

మొదటిపేజీ తరువాయి... పీఎం సమావేశమయ్యారు. తొలుత ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధానిని వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్ వ్యవస్థాపకులు సద్గురు మధుసూదన్ సాయి ఆహ్వానం పలికారు. అనంతరం సత్యసాయి ఆస్పత్రుల ఛైర్మన్ శ్రీనివాసన్ ప్రధానికి సత్యసాయి చిత్ర పటాన్ని అందజేశారు. ముందుగా ప్రధాని భగవాన్ సత్యసాయి బాబా విగ్రహానికి మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం చికిత్స పొందిన చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో మోదీ ప్రత్యేకంగా ముచ్చటించారు. వారి ప్రశ్నలకు ఓపిగ్గా సమధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ క్రికెటర్, సత్య సాయి సంజీవనీ హాస్పటల్స్ ట్రస్టుల్లో ఒకరైన సునీల్ గవాస్కర్ పాల్గొన్నారు.

# శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో ఘోరం

➢ మొదటి పేజి తరువాయి

ఆలయాన్ని నిర్మించారు. ఈరోజు కార్తీకమాసంలో వచ్చే ఏకదశి శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో రావడంతో తొక్కిసలాట జరిగింది. దీంతో రెయిలింగ్ ఊడిపోయివడంతో కిందపడ్డారు. దీంతో

పిల్లలతో సహా తొమ్మిది మంది చనిపోయారు. ఆలయం దగ్గర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. ఈ నేపథ్యంలోనే తొక్కిసలాట చోటుచేసుకుంది. పలువురు భక్తులు స్పృహతప్పి పడిపోయారు. ఘటనాస్థలిలో సహాయచర్యలు కొనసాగుతున్నాయి. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులకు తరలించారు. ఈ ప్రమాదంలో ఏడుగురు ఘటనాస్థలిలోనే మృతి చెందారు. ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 8 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఉన్నారు. సుమారు 25 మంది గాయపడినట్లు సమాచారం. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులను వై.చిన్నమ్మ, ఆర్.విజయ, ఎం.నేలమ్మ, డి.రాజేశ్వరి, సీహెచ్ పశోధామిగా గుర్తించారు. మరికొందరి వివరాలు తెలియాల్సి ఉంది. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన కలచివేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. 'ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించా లని అధికారులను ఆదేశించాను. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించా ల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరాను' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్స్ (ట్వీట్టర్) వేదికగా స్పందించిన ఆయన.. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన తనను బాగా కలచివేసింది.. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. ఈ తొక్కిసలాటలో గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది అని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయ తొక్కిలాట దుర్ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన గురించి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందచేయాలని అధికారులకు ఆదేశాం.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలగా అండగా ఉంటుందని హోం మంత్రి అనిత హామీ ఇచ్చింది. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన కలచివేసింది. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి మేలైన సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించానని అన్నారు. ఆలయ తొక్కిసలాట ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు తక్షణం మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నాలుగేళ్ల క్రితం ఈ ఆలయ నిర్మాణాన్ని ధర్మకర్త హరిముకుంద్‌పండా ప్రారంభించారు. 12 ఎకరాల సొంత భూమిలో ఈ ఆలయ నిర్మాణం జరిగింది. సుమారు రూ.20 కోట్లతో దీనిని నిర్మించారు. కొత్తగా నిర్మించిన ఆలయంలో మే నుంచి దర్శనాలు ప్రారంభమయ్యాయి. ప్రతి శనివారం ఈ ఆలయానికి భారీగా భక్తులు తరలివస్తారు.

# నేను తెలంగాణ ప్రజల బాణాన్ని

- రాష్ట్రంలో కచ్చితంగా రాజకీయ శూనత్య ఉంది.
- జనం బాట పూర్తైన తర్వాత మా కార్యాచరణ ప్రకటిస్తాం.
- ప్రజల తరఫున పోరాడాల్సిన పార్టీలు ఆ పనిచేయటం లేదు.
- కొన్ని పార్టీలను నమ్ముకొని దగాపడ్డం అని ప్రజలు నాతో చెబుతున్నారు.
- మా ప్రాధాన్యం ప్రజల సమస్యలు తీర్చటమే. మేము ప్రజల గొంతుకగా మారుతాం.
- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



హైదరాబాద్ నవంబర్ 01 : తెలంగాణ జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ రాష్ట్రంలో కచ్చితంగా రాజకీయ శూన్యత ఉంది.కొన్ని పార్టీలను నమ్ముకొని దగాపడ్డం అని ప్రజలు నాతో చెబుతున్నారు.మా ప్రాధాన్యం ప్రజల సమస్యలు తీర్చటమే. మేము ప్రజల గొంతుకగా మారుతాం. ఇప్పుడు ప్రధాన పార్టీలన్నీ జూబ్లీహిల్స్ ఎన్నికలో బిజీగా ఉన్నారు. మొంథా తుపానుతో రైతులు నష్టపోయిన పట్టించుకుంట లేరు.వరంగల్ నగరమంతా నీటిలో మునిగితే పోరాటం చేయాల్సి పార్టీలు పట్టించుకుంట లేవు.రెండు పక్షాలు ప్రజల కోసం తిరగటం లేదు.వాళ్ల తరఫున మేము పోరాటం చేస్తాం.జాగృతి రాజకీయ వేదికే.మేము చాలా సందర్భాల్లో రాజకీయాలు మాట్లాడాం.జాగృతి ది తెలంగాణ లైన్. మేము ప్రజలకోసమే పోరాడుతాం.మోడీ కార్మికుల హక్కులను కాలరాస్తే కాంగ్రెస్,బీఆర్ఎస్ లు చేయాల్సినంత పోరాటం చేయలేదు.రైతు చట్టాల గురించి మాట్లాడిన రాహుల్ గాంధీ.లేబర్ చట్టాల గురించి మాట్లాడలేదు.రైతు చట్టాలు మారాయి.కానీ కార్మికులకు అన్యాయం చేసే చట్టాల విషయంలో మార్పు రాలేదు.ప్రధాన స్రవంతి పార్టీలు పట్టించుకోలేదు.లెఫ్ట్ పార్టీలు ప్రయత్నించినా వారి శక్తి సరిపోలేదు.ఏదీ ఏమైనా సరే కార్మికుల కోసం ఫైట్ చేసిన వ్యక్తిగా చెబుతున్నా.మోడీ కారణంగా కార్మికులు ఇబ్బంది పడుతున్నారు.లోకల్ బాడీ ఎన్నికల సమయంలోనే ఏం చేయాలన్నది నిర్ణయం తీసుకుంటాం.పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ ఇంకా రెండు నెలల సమయం కోరుతున్నారు.అంటే వాళు ఈ విషయాన్నిఇంకా సాగదీసే ప్రయత్నంలో ఉన్నారు.జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మాకు ఎలాంటి స్టాండ్ లేదు.ఫీజు రీయింబర్స్ మెంట్ కు సంబంధించి మండలిలో లో నేను మాట్లాడితేనే సీఎం 700 కోట్లు ఇచ్చారు.ప్రతి నెల నిధులు విడుదల చేస్తామని చెప్పి చేయటం లేదు.స్కూల్స్,కాలేజ్ యాజమాన్యాలు ఆందోళన చేస్తే వారికి మద్దతుగా ఉంటాం.స్కూల్స్ బంద్ కాకుండా పోరాటం చేస్తాం.లేదంటే చదువుకునే ఆడపిల్లలే నష్టపోతారు.ఏపీకి 23 మంది సీఎంలు అయితే ఒక్క బీసీ గానీ,మహిళ గానీ ఎందుకు సీఎం కాలేదు?అన్ని ప్రాంతాలు తిరిగి ప్రజల అభిప్రాయం తీసుకొని కార్యాచరణ తీసుకుంటాం హడావుడిగా ప్రకటనలు చేయం.అవసరమైతే మళ్లీ ప్రజల దగ్గరకు వెళ్లి వారి అభిప్రాయాలు తీసుకుంటాం.నా రాజీనామాను యాక్సెప్ట్ చేయమని నేను కోరాను.కానీ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు ఉంటాయో వారికే అర్థం కావటం లేదు.నా రాజీనామా యాక్సెప్ట్ చేస్తే ఆరు నెలల లోపు ఎమ్మెల్సీని చేయాలి అనేది వారి ఆలోచన కావొచ్చు. ఛైర్మన్ నా రాజీనామా పై నాతో కాకుండా చిట్ చాట్ లో మాట్లాడుతున్నారు.మరొక సారి ఆయనతో మాట్లాడి రాజీనామా యాక్సెప్ట్ చేయమని కోరుతా.జనం బాట పూర్తయిన తర్వాత మా కార్యాచరణ ప్రకటిస్తాం.నన్ను వారి బాణం,వీరి బాణం అని అంటున్నారు.కానీ నేను తెలంగాణ ప్రజల బాణాన్ని.వీలైనంత తొందరగా సామాజిక తెలంగాణ,బీసీ రిజర్వేషన్లు పూర్తి కావాలని కోరుకుంటున్నా.వచ్చే మూడేళ్లలో చాలా ఛేంజెస్ వస్తాయి. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజనతో మహిళలకు మేలు జరుగుతుంది. తెలంగాణలో 69 మంది మహిళ ఎమ్మెల్యేలు అవుతారు.

# ముగిసిన పెద్దపల్లి జిల్లాస్థాయి క్రీడా పోటీలు

### ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా సబ్ ఇన్స్పెక్టర్ నరేష్



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 01 అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న మై భారత్ మరియు యువ శక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్తిపాక 963/2024 మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ స్పోర్ట్స్, హెూ మై అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డిస్టిక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్, ముగింపుకు చేరుకుంది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ విచ్చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి క్రీడాకారులు మాదాక ద్రవ్యాలు వాడకూడదు ప్రతి ఒక్కరు ఒక గేమ్ ఎంచుకొని ప్రతిరోజు క్రీడలు ఆడాల్సిందిగా కోరారు, క్రీడా పోటీల్లో వాలీబాల్ విభాగంలో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ జట్టు ప్రథమ స్థానంలో, వివేకానంద సేవ సమితి కమ్మర్కన్ పేట ద్వితీయ స్థానంలో, కబడ్డీ విభాగంలో జెఎన్టియు మంథని  ప్రధాన స్థానంలో మరియు మల్లికార్జున యూత్ పోత్కపల్లి ద్వితీయ స్థానంలో నిలిచాయి, మహిళా విభాగం కబడ్డీ  జె ఎన్ టీ యు ప్రధాన స్థానంలో ఎం జె పి ద్వితీయ స్థానంలో నిలిచాయి, విజేతలుగా నిలిచిన వారికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు, కార్యక్రమంలో సైకాలజిస్ట్ పోలవేణి భూమేష్ ఐటీఐ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రీచార్జ్ మహేందర్ వాలీబాల్ సెక్రెటరీ రవీందర్ కబడ్డీ సెక్రెటరీ కర్ణాకర్ మేరా మైభారత్  పెద్దపల్లి జిల్లా వాలంటరీ రేషవేణి మహేష్ మరియు గణేష్ యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్తిపాక సభ్యులు శేఖర్ రిషి రాకేష్ నితిన్ మహేష్ శ్రీను మరియు ఆర్గనైజర్స్ మహేష్ రవితేజ, హరీష్, ఆదిత్య, చందు, మధు తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహా నిరోధక చట్టంపై అవగాహన



**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, కళాశాల లో బాల్య వివాహ నిరోధక చట్టం 2006 అవగాహన సదస్సు కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళ సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత మాట్లాడుతూ బాల్య  వివాహాల నిరోధక చట్టం 2006 గురించి వివరించడం, బాల్య వివాహం చేసుకున్న వారికి విధించే శిక్షణ గురించి వాటి యొక్క నష్టాలు, గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి వివరించారు. మానవ అక్రమ రవాణా వాటి అర్థాలను వివరిస్తూ, బేటి బచావో బేటి పడావో, ఆడపిల్ల చదువు ప్రాముఖ్యత తెలిపారు. 18 సంవత్సరాలు నిండక ముందు పెళ్లి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక శారీరక ఆర్థిక అనర్థాలు, ఆడపిల్ల పుట్టడం బ్రతకడం ఎదగడం చదవడం దాని నినాదాన్ని వివరించారు. 100, 1098, 181, 112, మొదలైన టోల్ ఫ్రీ నెంబర్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, నషా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడుకేటర్ శ్యామల తదితరులు పాల్గొన్నారు .

# అంతర్గాం  పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా,





**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం అంతర్గాం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు, స్టేషన్ భౌగోళిక పరిస్థితులు, సిబ్బంది పనీతీరు, స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసుల వివరాలతో పాటు, గ్రామాల వివరాలను పోలీస్ కమిషనర్  అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి  రికార్డ్ లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పెండింగ్ కేసులపై సీపీ ఆరా తీశారు.

## సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో నేడు వైద్య శిబిరం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబరు1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
సింగరేణి సీఎంఓ సూచనల మేరకు ఆదివారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు స్థానిక సింగరేణి ఏరియా హాస్పిటల్ లో హైదరాబాద్ కు చెందిన ఒమెగా హాస్పిటల్ సూపర్ స్పెషాలిటీ వైద్యులచే మెడికల్ క్యాంప్ నిర్వహించబడుతుందని ఆర్జీ-1 సింగరేణి యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. న్యూరాలజీ, కార్డియాలజీ, నెఫ్రాలజీ, యూరాలజీ విభాగాలకు సంబంధించిన స్పెషలిస్ట్ డాక్టర్లు ఈ క్యాంపులో వైద్య పరీక్షలు చేస్తారని పేర్కొంది. ఆర్జీ-1 ఏరియా అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, సిపిఆర్ఎంఎస్-ఈ, సిపిఆర్ఎంఎస్-ఎన్ఈ కార్డు కలిగిన రిటైర్డ్ ఉద్యోగులు, వారి జీవిత భాగస్వామి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరింది. ఈ క్యాంపుకు హాజరగుటకు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపింది.

# టాస్క్ సెంటర్ ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

### ...జిల్లా కలెక్టర్  కోయ శ్రీ హర్ష జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా ఎంపికైన ప్రైవేట్ ఉద్యోగులు

**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్-01 అక్షరం న్యూస్**
పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ టాస్క్ సెంటర్ ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని లిజిల్లా కలెక్టర్  కోయ శ్రీ హర్షలి అన్నారు. పెద్దపల్లి రీజనల్ టాక్స్ సెంటర్ నందు నిర్వహించిన జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించిన యువత శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో లిజిల్లా కలెక్టర్  కోయ శ్రీ హర్షలి ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి  పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్  లో వివిధ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రైవేట్ కంపెనీలలో మంచి ప్యాకేజీ లతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. ఎద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ ఉచితంగా అందించి ఉద్యోగ అవకాశాలు కూడా ఇప్పించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు రీజనల్ టాస్క్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్



సూచించారు. టెలి పెర్ఫార్మెన్స్ కంపెనీ నందు నూతనంగా ఉద్యోగాలకు ఎంపికైన గుర్రాల సింధుజ, పెర్క సాయి సింధు, మినీష ఓడనాలా లను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి రాజశేఖర్, రీజినల్ టాస్క్ సెంటర్ ఇంచార్జి కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ స్కూల్స్‌ను విజయవంతంగా నిర్వహించాలి

### .....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష లిలిడిసెంబర్ వరకు ప్రీ ప్రైమరీ స్కూల్స్ లో పూర్తి ఏర్పాట్లు

### లిప్రీ ప్రైమరీ టీచర్లకు నిర్వహించిన ఓరియంటేషన్ ప్రోగ్రాం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 01 అక్షరం న్యూస్**
ప్రభుత్వం నూతనంగా చేపట్టిన ప్రీ ప్రైమరీ స్కూల్స్ ను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్  లోని సమావేశం మందిరంలో శనివారం విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రీ ప్రైమరీ టీచర్లకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి  పెద్దపల్లి జిల్లాలో 60 ప్రీ ప్రైమరీ స్కూల్స్ ఉన్నాయని, వీటిలో విధులు నిర్వహించేందుకు వచ్చిన దరఖాస్తులలో మెరిట్ ఆధారంగా పారదర్శకంగా




టీచర్లను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ప్రీ ప్రైమరీ స్కూల్స్ కు ఎంపిక చేసిన టీచర్లు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలకు వచ్చే పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల కంటే మెరుగ్గా విద్య అందుతుందనే నమ్మకాన్ని టీచర్లు కల్పించాలని తెలిపారు. ప్రతి ప్రీ ప్రైమరీ స్కూల్ లో చేరే విద్యార్థులకు ఏకరూప దుస్తులు,  పిల్లలకు అవసరమైన ఆట వస్తువులు ఇతర పరికరాలను నెల రోజుల లోపు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రీ ప్రైమరీ స్కూల్స్ లో పిల్లలను ఆకర్షించేందుకు వీలుగా పేయింటింగ్స్ వేయడం జరుగుతుందని అన్నారు. ప్రీ ప్రైమరీ స్కూల్స్ కు అవసరమైన ఫర్నిచర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, డిసెంబర్ వరకు ప్రీ ప్రైమరీ స్కూల్స్ లో పూర్తి ఏర్పాట్ల చేసేందుకు కార్యచరణ చేపట్టామని కలెక్టర్ తెలిపారు. 3 నుంచి 6  సంవత్సరాల మధ్య వయసు గల పిల్లలకు బ్రెయిన్ డెవలప్మెంట్ అధికంగా జరుగుతుందని , చిన్నతనంలో పిల్లలకు  చక్కగా ప్రేమ, ఆప్యాయతలతో బోధించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.  పిల్లలకు సిలబస్ సంబంధించిన అంశాలతో పాటు  మంచి విలువలు నేర్పాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఓపిక,  ఉత్సాహం టీచర్లు భవిష్యత్తులో కూడా కొనసాగించాలని అన్నారు. ప్రస్తుత సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 1000 ప్రీ ప్రైమరీ పాఠశాలలను ప్రభుత్వం ప్రారంభించిందని, ఇక్కడ వచ్చే ఫలితాల ఆధారంగా వాటిని విస్తరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధి పనులను జిల్లా అధికారులు పర్యవేక్షించాలి

### ....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ బ్యాంకు ఖాతా వివరాలను అందించాలి

### జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 01 అక్షరం న్యూస్**
జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి వేణు తో కలిసి జిల్లా అధికారులతో  జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రభుత్వం శాఖలో వినియోగించని బ్యాంకు ఖాతాలలో నిధులు ఏమైనా ఉన్నాయా సరి చూసుకోవాలని, దీనికి సంబంధించి పెద్దపల్లి జిల్లా కు చెందిన 4.5 కోట్ల నిధులను ఉపయోగించని ఖాతాల నుంచి ఆర్.బి.ఐ వెనక్కి తీసుకున్నట్లు ప్రాథమిక సమాచారం అందిందని, వాటిని మళ్ళీ మన బ్యాంకు ఖాతాలలో తీసుకొని వచ్చేందుకు చర్యలు



తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాబోయే శుక్రవారం నాటికి పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ శాఖల పరిధిలో ఉపయోగించని బ్యాంకు ఖాతాలు ఏమైనా ఉంటే వాటి వివరాలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. డిసెంబర్ చివరి నాటికి పెద్దపెల్లి జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో అవసరమైన మౌలిక వస్తువుల పనులు పూర్తి చేసే దిశగా నిధులు మంజూరు చేయడం జరిగిందని, కలెక్టరేట్ నుంచి దాదాపు 30 కోట్ల నిధులు మంజూరు చేసి పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టామని అన్నారు. ప్రతి జిల్లా అధికారి రెండు ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించాలని, రాబోయే 5 సంవత్సరాలకు సంబంధించి పాఠశాలలో అవసరమైన మేర అభివృద్ధి పనులు జరిగేలా చూడాలని, పాఠశాల అవసరాలకు ఇంకా ఏమైనా పనులు చేపట్టాల్సి ఉంటే ప్రతిపాదనలు అందించాలని అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 6 నుంచి ఉన్నత పాఠశాలలో విద్యాబోధన పరిశీలించాలి

### ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### పెద్దపెల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన హై స్కూల్ ప్యానెల్ ఉపాధ్యాయ శిక్షణలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 01 అక్షరం న్యూస్**

నవంబర్ 6 నుంచి ఉన్నత పాఠశాలలో విద్యాబోధన పరిశీలించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శనివారం పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల , జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన హై స్కూల్ ఉపాధ్యాయ ప్యానల్ మెంబెర్స్ శిక్షణ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతులను పరిశీలించేందుకు 30 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. నవంబర్ 6 నుంచి జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను 30 మంది ఉపాధ్యాయులు తనిఖీ చేసి తరగతి గదులలో బోధన పద్ధతులను పరిశీలించి నివేదిక అందించడం జరుగుతుందని, ఆ నివేదిక ఆధారంగా ఉన్నత తరగతులలో బోధన అంశాల పట్ల ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, అకాడమిక్ మోనిటరింగ్ అధికారి పిఎం షేక్ , తదితరులు పాల్గొన్నారు.

# యు.పి.ఎచ్.సి, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారి వాణిశ్రీ

### జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయాలని ఆదేశం



**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 1 అక్షరం న్యూస్**

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ శనివారం పెద్దపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యు.పి.ఎచ్.సి) మరియు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం (ఆరోగ్య ఉపకేంద్రం) పెద్దకాల్వలను సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా యు.పి.ఎచ్.సి పెద్దపల్లిలో జరుగుతున్న ఔట్‌రిచ్ వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు. డ్యూ లిస్ట్ ప్రకారం పిల్లలను సమయానికి మొబైలైజ్ చేసి, సరైన సమయంలో, సరైన మోతాదులో టీకాలు ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన సేవలను యు.పి.ఎచ్.సి ద్వారా సమర్థంగా అందించాలని ఆదేశించారు.అయుష్మాన్ ఆరోగ్య మందిరం, పెద్దకాల్వలో కాలం చెల్లిన మందులు ఉన్నాయా అని పరిశీలించిన ఆమె, ఎన్‌సీడీ (అసంక్రమిక వ్యాధుల) కార్యక్రమం కింద మధుమేహం, రక్తపోటు రోగులకు మందులు సక్రమంగా అందుతున్నాయా, కౌంటర్ ఫైల్స్‌లో వివరాలు సరిగా నమోదు అవుతున్నాయా అని పరిశీలించారు. వినియోగ గడువు సమీపంలో ఉన్న మందులను ముందుగా వాడాలని సూచించారు. అలాగే ఎన్‌సీడీ స్క్రీనింగ్ వివరాలను సంబంధిత వెబ్‌సైట్‌లో సమయానికి నమోదు చేయాలని సూచించారు.ఈ సందర్శనలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా. శ్రీరాములు, వైద్య అధికారి డా. లక్ష్మీ భవానీ, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఎస్. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ సాధన నిరాహార దీక్షలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 1 అక్షరం న్యూస్‌బీ**

హైదరాబాద్ లో ఇందిరాపార్క్ వద్ద జరిగిన షెడ్యూల్ 9 ద్వారా %దీజ% బీసీ రిజర్వేషన్ సాధన కోసం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యం గారి ఆధ్వర్యంలో నిర్వహించిన 24 గంటల నిరాహార దీక్ష కార్యక్రమం లో పాల్గొని మద్దతు తెలిపిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను అధికారం వచ్చే వరకు అబద్దాలు చెప్పి, అధికారం వచ్చాక మేము బీసీ రిజర్వేషన్ కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నాము కేంద్రం లో ఉన్న %దీజ్రీ% ప్రభుత్వం ఒప్పుకోవడం లేదని 22 నెలల నుండి అబద్దాల తో కాలయాపన చేస్తున్నారు అని అన్నారు. ఈ అబద్దాల కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ కోసం 9 వ షెడ్యూల్ లో చేరిపించక పోతే రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ కనుమరుగయ్యేది ఖాయమని తెలియ చేశారు.

# నవంబర్ 15న స్పెషల్ లోక్ అథాలత్ నిర్వహణ

### ...జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత

### కేసులు రాజీ చేసుకోవాలనుకుంటే న్యాయ సేవాధికార సంస్థ సంప్రదించాలి

### 3 సంవత్సరాల లోపు శిక్ష పడే క్రిమినల్ కేసులు రాజీ చేయవచ్చు

### స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహణ పై పత్రికా సమావేశం నిర్వహించిన జిల్లా జడ్జి



**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్-01 అక్షరం న్యూస్**

నవంబర్ 15న స్పెషల్ లోక్ అథాలత్ నిర్వహిస్తున్నామని , రాజీ చేసుకోవాలనుకునే వారు దీనిని వినియోగించుకొని కోర్టు కేసుల నుంచి ఉపశమనం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత అన్నారు. రంగంపల్లి లోని జిల్లా కోర్టులో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహణ పై జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కే.స్వప్న రాణి తో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత మాట్లాడుతూ,లి లీగల్ సర్వీస్ అథారిటీ తరపున ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజీ చేసుకోవాలనుకునే క్రిమినల్ ,సివిల్ కేసులకు లోక అదాలత్ ఒక వేదికగా నిలుస్తుందని తెలిపారు.ఇంటి గోడవలు, భూమి తగాదాలు యాక్సిడెంట్ , భార్యాభర్తల వివాదాలు, చెక్ బౌన్స్ వంటి వివిధ కేసులను లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చని అన్నారు. ప్రమాద కేసులు లోక్ అదాలత్ లో రాజీ చేసుకుంటే ఒకేసారి పరిహారం అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. 3 సంవత్సరాలలోపు శిక్ష పడే క్రిమినల్ కేసులు కూడా లోక్ అథాలత్ లో రాజీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకున్న కేసుల్లో మళ్ళీ ఉన్నత కోర్టులకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని అన్నారు. లోక్ అథాలత్ పట్ల గ్రామీణ ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నవంబర్ 15న నంది మేడారం సుల్తానాబాద్, పెద్దపల్లి, మంథని, రామగుండం కోర్టులలో స్పెషల్ లోక్ అథాలత్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు దీనిని వినియోగించుకుని చిన్నచిన్న కేసులు రాజీ చేసుకోవాలని ఆమె కోరారు. లోక్ అథాలత్ లో మాత్రమే కాకుండా కోర్టు సమయాలలో కూడా న్యాయ సేవాధికారి సంస్థ వద్దకు వచ్చి కేసు రాజీ చేసుకోవాలనుకుంటున్నాం అని తెలిపితే ఇతర పక్షాల వారిని పిలిచి చర్చించి రాజీ చేసేందుకు ప్రయత్నించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టీపీసీ రామగుండంలో ఎస్సీ, ఎస్టీ, మహిళా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా వ్యాపారుల కోసం స్పెషల్ వండర్స్ మీట్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి, నవంబర్ 1: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**




ఎన్‌టీపీసీ రామగుండం ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈలు) కోసం ఎన్టిపిసి మిలీనియం హాలులో శనివారం ఒక రోజు ప్రత్యేక విక్రేత అభివృద్ధి కార్యక్రమం విక్రేత సమావేశం నిర్వహించారు. "సుస్థిర వ్యాపార అవకాశాలు –భవిష్యత్తు అభివృద్ధికి మార్గదర్శకాలు" అనే అంశంపై ఈ సమావేశం సాగింది.ఈ కార్యక్రమంలో ఎన్‌టీపీసీ రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (పరిశోధన –అభివృద్ధి) చందన్ కుమార్ సమంత, అన్ని జనరల్ మేనేజర్లు, విభాగాధిపతులు, విజిలెన్స్ విభాగం అసిస్టెంట్ జనరల్ మేనేజర్, భద్రత విభాగాధిపతి మరియు ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అబ్దుల్ హసీబ్ అంసారీ, డిప్యూటీ జనరల్ మేనేజర్ (వెండర్ డెవలప్‌మెంట్ సెంటర్ – రాయపూర్) మరియు నాగప్రదీప్, సీనియర్ మేనేజర్ (విపిజీ సింహాద్రి) సమావేశంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి దళిత ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (డిక్కీ), కరీంనగర్ ప్రతినిధి సి. మల్లేష్, జాతీయ చిన్న పరిశ్రమల సంస్థ (ఎన్ఎస్ఐసీ) ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జోన్ జనరల్ మేనేజర్ వి. సురేష్ బాబు, జాతీయ గణాంక సేవా సంస్థ (ఎన్ఎస్ఎస్ఓ) హైదరాబాదు అధిపతి ఎస్. సురేష్ హాజరై ప్రసంగించారు.అదే విధంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ (ఎంఎస్ఎంఈ – డీఎఫ్ఓ), హైదరాబాదు అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్. సుమతి ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు.కార్యక్రమం విక్రేతల నమోదు, ఎన్‌టీపీసీ గీతతో ప్రారంభమై, ఆపై కాంట్రాక్టులు మెటీరియల్స్ విభాగాధిపతి రాకేష్ ఆనంద్ స్వాగత ప్రసంగం అందించారు.తరువాత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత మాట్లాడుతూ, ఎన్‌టీపీసీ అన్ని సేవా మరియు కొనుగోలు ఒప్పందాల్లో భద్రత, నాణ్యత, సమయపాలనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. ప్రభుత్వ జెం పోర్టల్ (Government e-Marketplace) ద్వారా ఆన్‌లైన్ కొనుగోలు విధానాలు గణనీయంగా పెరిగాయని, ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా వ్యాపారవేత్తల భాగస్వామ్యం పెరుగుతుండటం ప్రశంసనీయమని తెలిపారు.తదుపరి కాంట్రాక్టులు, కొనుగోలు విధానాలు, నిల్వల నిర్వహణ అంశాలపై పి. శివకుమార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ (కాంట్రాక్టులు మెటీరియల్స్) మరియు అమన్ పాండే, సీనియర్ మేనేజర్ (కాంట్రాక్టులు %డ% మెటీరియల్స్) సమగ్రమైన ప్రజెంటేషన్ ఇచ్చారు. అబ్దుల్ హసీబ్ అంసారీ (డీజీఎం, వెండర్ డెవలప్‌మెంట్ సెంటర్, రాయపూర్) ఎన్‌టీపీసీ వెండర్ నమోదు పోర్టల్ పనితీరుపై వివరించారు.సాహిల్ శర్మ, జెం శిక్షకుడు, జెం పోర్టల్‌లో నమోదు, బిడ్‌లో పాల్గొనే విధానాలపై వివరించారు.వి. సురేష్ బాబు, ఎస్. సురేష్, మరియు ఎన్. సుమతి కూడా తమ ప్రసంగాల్లో ఎన్ఎస్ఐసీ నమోదు, వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలు, సూక్ష్మ పరిశ్రమల ప్రోత్సాహక చర్యలపై వివరించారు.కార్యక్రమం చివర్లో విక్రేతలతో ఓపెన్ హౌస్ చర్చ జరిగింది. వారు అడిగిన ప్రశ్నలకు కాంట్రాక్టులు మరియు మెటీరియల్స్ విభాగ అధికారులు సానుకూలంగా సమాధానమిచ్చారు.ఈ కార్యక్రమం ఎన్‌టీపీసీ వ్యాపార భాగస్వామ్యాన్ని మరింత బలపరుస్తూ, ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా వ్యాపారవేత్తలకు మరిన్ని అవకాశాల దిశగా ముందడుగు వేసినట్లు అధికారులు తెలిపారు.

# జేఈఈ మెయిన్స్ రాసే ముస్లింలు ఈడబ్ల్యూఎస్ కోటాను సద్వినియోగం చేసుకోవాలి



### సర్టిఫికెట్ పొందే క్రమంలో తహశీల్దార్‌లు ఇబ్బందులు పెడితే 8520860785 నం సంప్రదించండి : యాకూబ్ పాషా

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ నవంబర్.01 /అక్షరం న్యూస్**

జనవరి –2026లో జరగనున్న జేఈఈ మెయిన్స్ కు హాజరయ్యే ముస్లిం విద్యార్థులందరూ ఈడబ్ల్యూఎస్ కోటాలో దరఖాస్తు చేసుకోవాలని మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యండీ. యాకూబ్ పాషా శనివారం నాడు ఒక ప్రకటన లో తెలిపారు. జేఈఈ మెయిన్స్ పరీక్షల దరఖాస్తు చేసుకునేందుకు నోటిఫికేషన్ విడుదల అయినందున ఈడబ్ల్యూఎస్ కోటా లో దరఖాస్తు చేసుకున్నట్లైతే 10 శాతం రిజర్వేషన్లు పొందే అవకాశం ఉంటుందని, కావున ముస్లిం విద్యార్థులు తమ సమీప మీ–సేవ కేంద్రంలో ఈడబ్ల్యూఎస్ సర్టిఫికేట్ కొరకు ఆన్‌లైన్ చేసుకోవాలని కోరారు. జేఈఈ మేయిన్స్ కు దరఖాస్తు చేసుకునే గడువు ఈ నెల 27 వరకు ఉన్నందున విధ్యార్థులు వెంటనే ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ ఈ– సేవా కేంద్రాలలో పొందాలన్నారు. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ పొందే క్రమంలో తహశీల్దార్ లు ఇబ్బందులు పెడితే 8520860785 నంబరుకు సంప్రదించాలని సూచించారు.

## దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించు టకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

### .....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ -31 అక్షరం న్యూస్**

దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించుటకు ప్రతి ఒక్కరు పాటుపడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్లు డి.వేణు, జె అరుణశ్రీ లతో సర్దార్ వల్లభాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని భారత ప్రథమ హెూమ్ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజైన అక్టోబర్ 31న ప్రతి ఏటా నిర్వహించు కుంటున్నామని తెలిపారు. దేశ ప్రజలలో మనమంతా భారతీయుల మనే భావనను సుస్థిరం చేసిన మహనీయుడు అని, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు సంకల్పాన్ని భావి తరాలు ఆదర్శంగా తీసుకొని వారి ఆశయ సాధన దిశగా కృషి చేసి దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడటానికి స్వయంగా అంకితమవుతామని, దేశ అంతర్గత భద్రతను పటిష్ట పరచటానికి స్వీయ తోడ్పాటు నందిస్తానని ఉద్యోగులతో జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అంతకుముందు జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా లిఐటి ప్రాంగణం నుంచి చౌరస్తా వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 2 కిలో మీటర్ల యూనిటీ ఫర్ రన్ ర్యాలీ ను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. లిఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య , వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 4 నభారత వాయుసేనలో చేరేందుకు అవగాహన సదస్సు

### ..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 01 అక్షరం న్యూస్**

భారత వాయుసేనలో చేరేందుకు నవంబర్ 4న మంగళవారం రోజున బంధం పల్లి లోని స్వరూప గార్డెన్స్ లో అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా లివింగ్ కమాండర్ షేక్ యాకూబ్ అలీలి" కమాండింగ్ ఆఫీసర్" భర్తీ అధికారి (ఆంధ్ర ,తెలంగాణ రాష్ట్రం) ఈ కార్యక్రమంలో పాల్గొనే యువతకు భారత వాయుసేనలో చేరడం ఎలా వాయుసేనలో అవకాశాలు ఎలా ఉంటాయి, పరీక్ష విధానం,సిలబస్ ,పూర్తి సెలక్షన్ ప్రాసెస్ గురించి అభ్యర్థులకు వివరించడం జరుగుతుంది. భారత వాయుసేనలో చేరేందుకు ఇదొక సువర్ణ అవకాశం గా ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క అభ్యర్థి వినియోగించుకొని పెద్దపల్లి నుండి అత్యధిక యువత భారత వాయుసేనలో చేరాలని తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగును. 16 సంవత్సరాల వయసు నుండి 21 సంవత్సరాల వయసు ఇంటర్మీడియట్ చదువుతున్న, ఆపై చదువు పూర్తి చేసుకున్న పురుష, మహిళ అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. భారత వాయుసేనలో చేరడానికి గల అవకాశాలను వివరిస్తూ తెలుపబడే బుక్లెట్ ని ఇవ్వడం జరుగుతుంది, మరిన్ని వివరాలకై ఫోన్ నెంబర్లకు 9949725997, 8333044460 సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎనిమిది మందిపై పిచ్చికుక్కలు దాడి.. బాధితుల్లో చిన్నారులు

సిద్దిపేట: గ్రామ సింహాల దాడిలో చిన్నారులు గాయపడిన ఘటన శనివారం సిద్దిపేట జిల్లాలో జరిగింది. జిల్లాలోని అక్బర్‌పేట భూంపల్లి మండలం మోతే గ్రామంలో పిచ్చికుక్కలు స్వైర విహారం చేశాయి. రోడ్డుపై ఉన్న ఎనిమిది మందిపై పిచ్చికుక్కలు దాడికి దిగాయి. ఇంటి బయట ఆడుకుంటున్న చిన్నారులతోపాటు పెద్దవారిపైనా దాడి చేశాయి. ఈ దాడిలో చిన్నారులు నిఖిల్, శ్రేయాన్స్, మనోజ్, నిత్యా శ్రీ, హారికతోపాటు వృద్ధులు బాలవ్వ, మైసయ్య గాయపడ్డారు. గ్రామస్తులు కుక్కల భారినుంచి వారిని రక్షించారు. గాయపడిన వారిని వెంటనే దుబ్బాక ఆసుపత్రికి తరలించారు. కుక్కల దాడితో గ్రామస్తులు భయాందోళనలో ఉన్నారు. రోడ్డుపైకి వెళదామంటే జంకుతున్నారు. ఏ కుక్క ఎటువైపునుంచి వచ్చి దాడి చేస్తుందో తెలియదని భయంతో ఉన్నారు. కుక్కల బారి నుంచి అధికారులు తమను రక్షించాలని కోరుతున్నారు.

# సుప్రీం కోర్టులో అమెరికా ప్రభుత్వ పిటిషన్.. భారత్ ప్రస్తావన



సుంకాల విధింపు చట్టప్రకారం చెల్లదంటూ యూఎస్ అప్పీల్స్ కోర్టు ఇచ్చిన తీర్పును ట్రంప్ సర్కారు సుప్రీం కోర్టులో తాజాగా సవాలు చేసింది. ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు భారత్‌పై సుంకాలు విధించడం అవసరమని తన పిటిషన్‌లో పేర్కొంది. సుంకాల విధింపునకు చట్టపరమైన చిక్కులు ఎదురు కావడంతో అమెరికా ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ట్రంప్ సర్కారు విధించిన సుంకాలు చట్టప్రకారం చెల్లుబాటు కావని ఫెడరల్ అప్పీల్స్ కోర్టు ఇటీవల తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. దీన్ని సవాలు చేస్తూ ట్రంప్ ప్రభుత్వం తాజాగా సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. శాంతి స్థాపనకు సుంకాల విధింపు కీలకమని పిటిషన్‌లో పేర్కొంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో శాంతి స్థాపనకు భారత్‌పై సుంకాలు విధించామని అమెరికా ప్రభుత్వం తన పిటిషన్‌లో పేర్కొంది. రష్యా చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై సుంకాలు విధించినట్టు చెప్పుకొచ్చింది. ఇది యుద్ధం ముగింపు కోసం తీసుకున్న ముఖ్యమైన చర్య అని సమర్థించుకుంది. సుంకాల విధింపునకు ముందు అమెరికా పతనావస్థలో ఉండేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ పిటిషన్‌లో పేర్కొన్నారు. అమెరికా విధానాలను ఇతర దేశాలు దుర్వినియోగం చేశాయని అన్నారు. సుంకాల విధింపు తరువాత ఆయా దేశాలు వేల కోట్ల డాలర్లను అమెరికాకు చెల్లిస్తున్నాయని చెప్పారు. అమెరికా మరింత శక్తిమంతంగా, ఆర్థికంగా గొప్ప స్థితిలోకి వచ్చిందని, అంతర్జాతీయంగా గౌరవం పెరిగిందని చెప్పారు. ట్రంప్ విధించిన సుంకాలను ఇటీవల అమెరికా అప్పీల్స్ కోర్టు తీవ్రంగా తప్పుబట్టిన విషయం తెలిసిందే. సుంకాల కారణంగా ప్రపంచ వాణిజ్యం అస్తవ్యస్తంగా మారిందని వ్యాఖ్యానించింది. ఈ సుంకాలు చట్టవ్యతిరేకమని తేల్చి చెప్పింది. సుంకాల ఎత్తివేతకు అక్టోబర్ వరకూ సమయం ఇచ్చింది. ఈ లోపు సుప్రీం కోర్టులో సవాలు చేసుకోవచ్చని కూడా పేర్కొంది. అత్యవసర ఆర్థిక అధికారాల కింద ట్రంప్ ఈ సుంకాలను విధించారు. ఇది చట్టవ్యతిరేకంటూ కింది కోర్టు అంతకుముందు ఇచ్చిన తీర్పును అప్పీల్స్ కోర్టు తన తీర్పులో సమర్థించింది. ఈ తీర్పుపై ట్రంప్ మండిపడ్డారు. ఇది సరికాదని సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ఈ తీర్పునకు వ్యతిరేకంగా పోరాడతానని అన్నారు. అప్పీల్స్ కోర్టు తీర్పును అమెరికా సర్వోన్నత న్యాయస్థానంలో సవాలు చేస్తానని అన్నారు. అంతిమ విజయం అమెరికాదేనని ప్రకటించారు.

# భారీ అణు క్షిపణులు.. లేజర్ ఆయుధాలు




భారీ అణు బాలిస్టిక్ క్షిపణులు, లేజర్ ఆయుధాలు, అండర్ వాటర్ డ్రోన్లు, ఐదో తరం యుద్ధ విమానాలు.. ఇలా ఒకటేమిటి ప్రపంచం ఎన్నడూ చూడని అత్యాధునిక ఆయుధ సంపత్తితో చైనా విశ్వరూపమే ప్రదర్శించింది. అమెరికా సుంకాల బెదిరింపుల వేళ.. తన సైనిక బలం ఏమిటో చూపించింది. బీజింగ్‌లో బుధవారం నిర్వహించిన విక్టరీ డే మిలిటరీ పరేడ్‌లో డ్రాగన్ తొలిసారిగా ప్రదర్శించిన రాకాసి అణు క్షిపణి డీఎఫ-5సీ సహా.. పలు అత్యాధునిక ఆయుధాలను చూసి ప్రపంచదేశాలు విస్తుపోయాయి. ముఖ్యంగా ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి డీఎఫ్-5సీ అందరి దృష్టినీ ఆకర్షించింది. ద్రవ ఇంధనంతో నడిచే ఈ భారీ అణు క్షిపణి రేంజి 20,000 కిలోమీటర్లకుపైనే ఉంటుందని అంచనా..! అంటే ఈ మిస్సైల్ భూగోళంపై ఎక్కడి లక్ష్యాన్నైనా ఛేదించగలదు. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్ దురాక్రమణపై విజయం సాధించి 80 ఏళ్లవుతున్న సందర్భంగా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఏ) కవాతులో చైనా ఈ ఆయుధ ప్రదర్శనను ఏర్పాటు చేసింది. ఇందులో తొలిసారిగా అధునాతన యుద్ధ విమానాలు, ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు, ఎలాక్ట్రానిక్ యుద్ధ సామగ్రిని ప్రదర్శించింది. ఈ కార్యక్రమానికి చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తోపాటు రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ సహా 26 దేశాల నేతలు హాజరయ్యారు. చైనాలో భారత రాయబారి ప్రదీప్ కుమార్ రావత్, పాకిస్థాన్ ప్రధాని షరీఫ్, నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ, మాల్దీవుల అధ్యక్షుడు మయిజ్జు కూడా పాల్గొన్నారు. ఈ పరేడ్‌ను 50వేల మంది ప్రజలు ప్రత్యక్షంగా వీక్షించారు. చైనా ఆయుధ ప్రదర్శనలో ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేసింది డీఎఫ్-5సీ. ఇదొక బాహుబలి మిస్సైల్. దీన్ని ఒక్క వాహనంపై తరలించడం సాధ్యంకాదు. మూడు భాగాలుగా తరలించి.. ఆ తర్వాత అసెంబ్లింగ్ చేసి ప్రయోగిస్తారు. ఇది ధ్వని వేగం కంటే 10 రెట్ల వేగంతో ప్రయాణించగలదు. ఇందులో ఎంఐఆర్‌వీ వ్యవస్థను వినియోగించారు. ఇది ఒకేసారి పలు అణు, సంప్రదాయ వార్‌హెడ్‌లను మోసుకెళ్లగలదు. ఏకకాలంలో పది వేర్వేరు ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని దాడిచేయగలదు. ఈ పరేడ్‌లో డీఎఫ్-5సీ క్షిపణులతోపాటు ఎల్‌వై-1 అనే సరికొత్త లేజర్ ఆయుధం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎనిమిది చక్రాల సాయుధ ట్రక్ హెచ్‌జడ్-155పై అమర్చిన ఈ లేజర్ ఆయుధం.. శత్రు ఆయుధాల్లోని ఆప్టికల్ సెన్సర్లను సమర్థంగా దెబ్బతీయగలదు. సముద్ర యుద్ధ నిబంధనలను ఇది కచ్చితంగా మార్చగలదని రక్షణ రంగ విశ్లేషకులు చెబుతున్నారు. లేజర్ యుద్ధాన్ని కొత్త సైనిక రంగంగా వారు పరిగణిస్తున్నారు. చైనా పరేడ్‌లో డాంగ్‌ఫెంగ్-61 ఖండాంతర క్షిపణిని కూడా ప్రదర్శించింది. దీని రేంజ్ 12వేల కిలోమీటర్లు. డీఎఫ్-41కు ఇది అడ్వాన్స్‌డ్ వెర్షన్. చైనా తొలిసారిగా ఐదో తరం యుద్ధ విమానాలను ప్రదర్శించింది. వైమానిక దళం కోసం రూపొందించిన జే-20, జే-20ఏ, జే-20ఎస్, జే-35ఏతోపాటు నేవీ కోసం జే-35 అనే ఐదు మోడళ్లను పరిచయం చేసింది. ఒక పరేడ్‌లో ఐదు మోడళ్ల అత్యాధునిక స్టెల్త్ ఫైటర్ జెట్లు కనిపించడం ప్రపంచంలో ఇదే తొలిసారని చైనా డైలీ తెలిపింది.

# డీఎన్ఏ ఆనవాళ్లు దొరక్కుండా..



పుతిన్ కూడా ఇలాంటి ప్రోటోకాల్‌నే ఫాలో అవుతున్నారు. పుతిన్ డీఎన్ఏను ఎవరూ దొంగలించకుండా ఉండేందుకు.. ఆయన ఎక్కడికి వెళ్లినా మూత్రాన్ని, మలాన్ని సేకరిస్తున్నారు. చైనాలో ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ పర్యటించారు. బీజింగ్‌లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సమావేశం అయ్యారు. సమావేశం సానుకూలంగా ముగిసినట్లు తెలుస్తోంది. ఇద్దరు నాయకులు పలు ఒప్పందాలు చేసుకున్నట్లు సమాచారం. మీటింగ్ తర్వాత ఇద్దరూ టీ తాగి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆ వెంటనే కిమ్ వ్యక్తిగత భద్రతా సిబ్బంది రంగంలోకి దిగింది. కిమ్ కూర్చున్న, తాకిన ప్రదేశాలను క్లీన్ చేసింది. తాగిన టీ కప్పును కూడా తీసుకెళ్లిపోయింది. కిమ్ కూర్చున్న, తాకిన ప్రదేశాలను క్లీన్ చేయడానికి ఓ ప్రత్యేకమైన కారణం ఉన్నట్లు తెలుస్తోంది. వాటిపై కిమ్ డీఎన్ఏ ఆనవాళ్లు లేకుండా చేయడానికి శుభ్రం చేసినట్లు సమాచారం. అయితే, డీఎన్ఏ ఆనవాళ్లు కూడా దొరక్కుండా ఫోరెన్సిక్ లెవెల్ భద్రత ఎందుకు తీసుకుంటున్నారన్నది తెలియరాలేదు. రష్యా సెక్యూరిటీ సర్వీసులు, చైనా సర్వేలెన్స్‌కు భయపడి కిమ్ ఈ స్థాయిలో భద్రత తీసుకుంటున్నారని అనలిస్ట్‌లు అభిప్రాయ పడుతున్నారు. ఇంచుమించు పుతిన్ కూడా ఇలాంటి ప్రోటోకాల్‌నే ఫాలో అవుతున్నారు. పుతిన్ డీఎన్ఏను ఎవరూ దొంగలించకుండా ఉండేందుకు.. ఆయన ఎక్కడికి వెళ్లినా మూత్రాన్ని, మలాన్ని సేకరిస్తున్నారు. ఇది 2017 నుంచి జరుగుతూ ఉంది. కొద్దిరోజుల క్రితం అమెరికాకు పుతిన్ వెళ్లారు. అలాస్కాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయ్యారు. పుతిన్ అమెరికాలో ఉన్నంత వరకు ఆయన మూత్రాన్ని, మలాన్ని సేకరించారు. వాటిని సూట్‌కేసులో దాచి తీసుకెళ్లిపోయారు.

# దుబాయ్ నుంచి సుంకాలు లేకుండా ఎంత బంగారమైనా తెచ్చుకోవచ్చా? కస్టమ్స్ రూల్స్ ఏం చెబుతున్నాయి?



దుబాయ్ నుండి భారత్‌కు బంగారం దిగుమతి చేసుకునేటప్పుడు కస్టమ్స్ నియమాలను తెలుసుకోండి. పురుషులకు రూ.50,000, మహిళలకు రూ.1,00,000 విలువైన బంగారు ఆభరణాలపై సుంకం ఉండదు. ఈ పరిమితులు దాటిన బంగారానికి, దాని బరువు ఆధారంగా 3 శాతం నుండి 10 శాతం వరకు సుంకం వర్తిస్తుంది. ఒకవైపు బంగారం ధరలు రికార్డు స్థాయిలో తగ్గాయి. దుబాయ్‌లో తక్కువ ధరకు స్వచ్ఛమైన బంగారం దొరుకుతుంది. అయితే దుబాయ్ నుంచి సుంకాలు లేకుండా ఒక వ్యక్తి ఎంత బంగారం తెచ్చుకోవచ్చు అనే విషయంపై చాలా మందికి క్లారిటీ ఉండకపోవచ్చు. భారతీయ పురుష ప్రయాణికులు రూ.50,000 వరకు విలువైన 20 గ్రాముల బంగారు ఆభరణాలను సుంకం లేకుండా తెచ్చుకోవచ్చు. మహిళా ప్రయాణికులు రూ.1,00,000 వరకు విలువైన 40 గ్రాముల బంగారు ఆభరణాలను తీసుకెళ్లవచ్చు. సరైన డాక్యుమెంటేషన్ చూపించి 15 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు కూడా 40 గ్రాముల వరకు బహుమతులు లేదా ఆభరణాలుగా తీసుకెళ్లవచ్చు. ఈ పరిమితులు బంగారు నాణేలు లేదా కడ్డీలకు కాదు, ఆభరణాలకు వర్తిస్తాయి. భారతీయ కస్టమ్స్ నియమాలు ఆరు నెలలకు పైగా విదేశాలలో ఉన్న ప్రయాణికులు వర్తించే సుంకం చెల్లిస్తే, వారి సామానులో ఒక కిలోగ్రాము వరకు బంగారాన్ని తీసుకురావడానికి అనుమతిస్తాయి. సుంకం లేని ఆభరణాల భత్యం దాటి మొత్తాలపై స్లైడింగ్ స్కేల్‌లో పన్ను విధిస్తారు. చిన్న అదనపు పరిమాణాలకు దాదాపు 3 శాతం నుండి ప్రారంభమవుతుంది, మితమైన మొత్తాలకు దాదాపు 6 శాతం వరకు పెరుగుతుంది. 100 గ్రాముల కంటే ఎక్కువ పరిమాణాలకు 10 శాతం వరకు చేరుకుంటుంది. ఈ భత్యం బంగారు ఆభరణాలు, నాణేలు, బార్‌లకు వర్తిస్తుంది, కానీ ప్రయాణికులు రాక సమయంలో కస్టమ్స్ అధికారులకు చూపించడానికి ఇన్‌వాయిస్‌లు, స్వచ్ఛత ధృవీకరణ పత్రాలను తీసుకెళ్లాలి. మినహాయింపు పరిమితుల కంటే ఎక్కువ బంగారాన్ని తీసుకువెళుతున్నవారు భారతీయ విమానాశ్రయాలలోని రెడ్ ఛానల్‌లో దానిని ప్రకటించాల్సి ఉంటుంది. సుంకం కట్టాల్సిన బంగారానికి సరైన లెక్కలు చూపించడంలో విఫలమైతే కస్టమ్స్ చట్టం 1962 ప్రకారం జప్తు, జరిమానాలు, చట్టపరమైన పరిణామా లకు దారితీస్తుంది. ఒక వ్యక్తి నివాస స్థితి, భారతదేశం వెలుపల గడిపిన సమయాన్ని బట్టి నియమాలు మారవచ్చు. "భారతదేశానికి బంగారాన్ని తీసుకెళ్లడానికి భత్యం ఒక వ్యక్తి నివాస స్థితి, విదేశాలలో ఉండే వ్యవధిపై ఆధారపడి ఉంటుంది కాబట్టి, ప్రయాణించే ముందు ఆన్‌లైన్‌లో లేదా సంబంధిత అధికారులతో తాజా నిబంధనలను తనిఖీ చేయాలని మేము ఎల్లప్పుడూ కస్టమర్లకు సలహా ఇస్తున్నాం. కస్టమ్స్ నియమాలు కాలానుగుణంగా అప్డేట్ అవుతాయి, కాబట్టి అత్యంత కచ్చితమైన సమాచారం కోసం అధికారిక ప్రభుత్వ వనరులను సూచించడం ఉత్తమం" అని ఒక ఆభరణాల వ్యాపారి అన్నారు..

# ప్రతి నెలా రూ.11,000 మీ చేతికి రావాలని అనుకుంటున్నారా? అయితే అద్భుతమైన స్కీమ్ బెస్ట్ ఆప్షన్..



పోస్ట్ ఆఫీస్ ప్రభుత్వ హామీతో వృద్ధులకు సురక్షితమైన పెట్టుబడి పథకం. మార్కెట్ రిస్క్ లేకుండా 8.2 శాతం వార్షిక వడ్డీతో స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుంది. 60 ఏళ్లు పైబడిన వారికి అనువైనది, ఈ పథకం పదవీ విరమణ తర్వాత ఆర్థిక భద్రతను, క్రమం తప్పకుండా నెలవారీ ఆదాయాన్ని అందించి, ద్రవ్యోల్బణం నుండి రక్షిస్తుంది. పోస్ట్ ఆఫీస్ అనేది పూర్తిగా ప్రభుత్వ హామీ పథకం. అంటే మీ డబ్బు సురక్షితంగా ఉంటుంది. స్టాక్స్ లేదా మ్యూచువల్ ఫండ్ల మాదిరిగా కాకుండా ఈ పథకంలో మార్కెట్ రిస్క్ లేదు. మీరు వృద్ధులైతే ఎటువంటి చింత లేకుండా పదవీ విరమణ తర్వాత సురక్షితమైన ఆదాయాన్ని కోరుకుంటే, ఈ పథకం పూర్తిగా సురక్షితం. 60 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు ఈ పథకంలో పెట్టుబడి పెట్టవచ్చు. భార్యాభర్తలు ఉమ్మడి ఖాతాలో రూ.60 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఒక ఖాతాకు పెట్టుబడి పరిమితి రూ.30 లక్షలు. మీరు కనీసం రూ.1,000తో ప్రారంభించవచ్చు. ఈ పథకం కాలపరిమితి 5 సంవత్సరాలు, దీనిని 3 సంవత్సరాలు పొడిగించే అవకాశం ఉంది. పెట్టుబడులు సంవత్సరానికి 8.2 శాతం వడ్డీ రేటును పొందుతాయి. ఉదాహరణకు మీరు రూ.15 లక్షలు పెట్టుబడి పెడితే, మీకు వార్షిక వడ్డీలో సుమారు రూ.1.23 లక్షలు లభిస్తుంది. మీరు ఈ మొత్తాన్ని 12 నెలల్లో విస్తరింపజేస్తే, మీకు రూ.11,750 సాధారణ పెన్షన్ లభిస్తుంది. ఈ మొత్తం మార్కెట్ హెచ్చుతగ్గుల నుండి రక్షించబడుతుంది. మీ సౌలభ్యం ప్రకారం మీరు ఏదైనా పోస్టాఫీసు లేదా రిజిస్టర్డ్ బ్యాంకులో ఖాతాను తెరవవచ్చు. మీరు మీ ఆధార్, పాన్, ఫోటో, పెట్టుబడి మూలాన్ని అందించాలి. ప్రతి త్రైమాసికంలో వడ్డీ నేరుగా మీ బ్యాంక్ ఖాతాకు జమ చేయబడుతుంది. మీరు కోరుకుంటే తిరిగి పెట్టుబడి పెట్టవచ్చు. ఐదు సంవత్సరాల క్రితం, ఉపసంహరణపై ఒక చిన్న జరిమానా ఉండేది. ఎటువంటి రిస్క్ లేకుండా స్థిర ఆదాయం కోరుకునే వ్యక్తులకు అనువైనది. మీ , గ్రాట్యుటీ నిధులను ఇక్కడ జమ చేయడం ద్వారా, మీరు దీర్ఘకాలిక ఆర్థిక భద్రతను నిర్ధారించుకోవచ్చు. ఇది ద్రవ్యోల్బణం, రోజువారీ ఖర్చుల చింతలను తగ్గిస్తుంది. క్రమం తప్పకుండా నెలవారీ డిపాజిట్లు మీ బ్యాంక్ ఖాతాకు జమ చేయడంతో మీరు సౌకర్యవంతమైన జీవితాన్ని గడపవచ్చు.

# బిజినెస్

## మరోసారి భారత్‌కు సత్య నాదెళ్ల.. గూగుల్‌కు పోటీగా వాటిపై స్పెషల్ ఫోకస్..



మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల మరోసారి భారత్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ఆయన ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వ్యాపారాభివృద్ధిపై దృష్టి పెడతారు. బెంగళూరు, ముంబైలలో ఏఐ సదస్సుల్లో పాల్గొని ప్రసంగిస్తారు. ఢిల్లీలో ప్రభుత్వ ఉన్నతాధికారులతో టెక్నాలజీ పాలసీలపై చర్చిస్తారు.గూగుల్ పోటీని ఎదుర్కోవడానికి, దేశంలో ఏఐ టూల్స్ వినియోగం పెంచడానికి ఈ పర్యటన కీలకం కానుంది మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల డిసెంబర్‌లో మరోసారి భారత్‌కు రానున్నారు. ఈ ఏడాదిలో ఆయన ఇండియా పర్యటనకు రెండోసారి కావడం విశేషం. ఈ ట్రిప్‌లో ఆయన ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, దేశంలో బిజినెస్ డెవలప్‌మెంట్‌పై పూర్తి దృష్టి పెట్టనున్నారు. నాదెళ్ల పర్యటనలో దేశంలోని కీలక నగరాల్లో అనేక ముఖ్య కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ పర్యటనలో ఆయన బెంగళూరు, ముంబైలో జరగనున్న రెండు పెద్ద ఏఐ సదస్సులలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తారు. దేశంలో %ూ×% భవిష్యత్తుపై తన విజన్‌ను పంచుకోనున్నారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో ఉన్నతాధికారులను కలుస్తారు. టెక్నాలజీ పాలసీలు, వాణిజ్య ఒప్పందాలు, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ వంటి కీలక అంశాలపై చర్చలు జరుపుతారు. భారత్‌లోని 20వేల మందికి పైగా లోకల్ ఉద్యోగులతో మాట్లాడి వారిని ఉత్సాహపరుస్తారు. ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే పెద్ద టెక్నాలజీ మార్కెట్‌గా ఎదుగుతోంది. ముఖ్యంగా ఏఐ, క్లౌడ్ సర్వీసుల వినియోగం ఇక్కడ విపరీతంగా పెరిగింది. గత జనవరిలోనే నాదెళ్ల భారత్‌లోని ఏఐ, క్లౌడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కోసం ఏకంగా 3 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడుతున్నట్టు ప్రకటించారు. ఈ పర్యటన ఈ పెట్టుబడి పురోగతిని సమీక్షించడానికి ఉపయోగపడుతుంది. మైక్రోసాఫ్ట్‌కు పోటీగా గూగుల్ కూడా ఆంధ్రప్రదేశ్‌లో డేటా సెంటర్ కోసం ఏకంగా 15 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనున్నట్టు ప్రకటించింది. ఈ టెక్ దిగ్గజాల మధ్య పెరుగుతున్న పోటీ నేపథ్యంలో, నాదెళ్ల పర్యటన మైక్రోసాఫ్ట్ స్థానాన్ని మరింత బలోపేతం చేయడానికి కీలకంగా మారింది. మన దేశంలో చాట్‌జీపీటీ, జెమిని, మైక్రోసాఫ్ట్ కోపైలట్ వంటి ఏఐ టూల్స్ వాడకం బాగా పెరిగింది. ఈ నేపథ్యంలో నాదెళ్ల రాక, ఏఐ రంగంలో మైక్రోసాఫ్ట్ మరింత విస్తరించడానికి, కొత్త భాగస్వామ్యాలు కుదుర్చుకోవడానికి దోహదపడుతుంది. సత్య నాదెళ్ల పర్యటన ద్వారా భారత్‌లో నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్య సంరక్షణలో ఏఐ వినియోగం, ప్రభుత్వ రంగంలో డిజిటలైజేషన్ వంటి వాటిలో కొత్త సహకారాలు పెరిగే అవకాశం ఉది. ఈ ట్రిప్ భారత టెక్నాలజీ రంగానికి శుభపరిణామం కానుంది. సత్య నాదెళ్ల గారి %ూ×% కాన్ఫరెన్స్‌ల వివరాలు లేదా కేంద్ర ప్రభుత్వంతో జరిగే చర్చల అజెండా గురించి మరింత సమాచారం కావాలంటే అడగవచ్చు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## ఇలా స్టోర్ చేసారంటే..

## పచ్చిమిర్చి నెల రోజుల పాటు తాజాగా..



పచ్చిమిర్చి లేనిదే చాలా సౌత్ ఇండియన్ వంటకాలు అవ్వవు. మనం పచ్చిమిర్చి కొన్నప్పుడు కొద్దిగా విరిగిపోయినా కూడా వాటిని కొనము. వాటిని కొని నిల్వ చేసినా, అవి కొన్ని రోజుల్లో కుళ్ళిపోతాయి. లేకపోతే, అవి ఎండిపోతాయి. లేకపోతే, మీరు కొన్న మిరపకాయలు ఒక నెల వరకు చెడిపోకుండా లేదా కుళ్ళిపోకుండా చూసుకోవడానికి కొన్ని చిట్కాలను పాటిస్తే చాలు. అవేంటో ఈరోజు మనం తెలుసుకుందామా మరి. కాండాలను తొలగించండి: మీరు చేసే ఈ చిన్న తప్పు వల్లే పచ్చి మిరపకాయలు ఫ్రిజ్‌లో నిల్వ చేసినా త్వరగా పాడైపోతాయి. అవును రహస్యం పచ్చి మిరపకాయ కాండంలో ఉంది. మీరు మిరపకాయను కొనే ముందు దాని పైభాగాన్ని తీసివేసి, శుభ్రం చేసి, నిల్వ చేయాలి. ఇవి ఎక్కువకాలం తాజాగా ఉంటాయి.కాండాలను తొలగించండి: మీరు చేసే ఈ చిన్న తప్పు వల్లే పచ్చి మిరపకాయలు ఫ్రిజ్‌లో నిల్వ చేసినా త్వరగా పాడైపోతాయి. అవును రహస్యం పచ్చి మిరపకాయ కాండంలో ఉంది. మీరు మిరపకాయను కొనే ముందు దాని పైభాగాన్ని తీసివేసి, శుభ్రం చేసి, నిల్వ చేయాలి. ఇవి ఎక్కువకాలం తాజాగా ఉంటాయి.జిప్‌లాక్ కవర్: మీరు కొన్న తర్వాత ఒక నెల వరకు పచ్చి మిరపకాయలను తాజాగా ఉంచుకోవాలనుకుంటే మిరపకాయలను బాగా కడిగి, శుభ్రం చేసి, ఆరబెట్టి, రిఫ్రిజిరేటర్‌లోని కూరగాయల ట్రేలో జిప్‌లాక్ బ్యాగ్‌లో నిల్వ చేయండి. ఇలా నిల్వ చేసినప్పుడు, మిరపకాయలు దాదాపు ఒక నెల వరకు చెడిపోవు. మీరు వాటిని జిప్‌లాక్ బ్యాగ్‌లో ఉంచి లాక్ చేసినప్పుడు, అవి గాలి లేకుండా ఎక్కువ కాలం చెడిపోవు. జిప్‌లాక్ కవర్: మీరు కొన్న తర్వాత ఒక నెల వరకు పచ్చి మిరపకాయలను తాజాగా ఉంచుకోవాలనుకుంటే మిరపకాయలను బాగా కడిగి, శుభ్రం చేసి, ఆరబెట్టి, రిఫ్రిజిరేటర్‌లోని కూరగాయల ట్రేలో జిప్‌లాక్ బ్యాగ్‌లో నిల్వ చేయండి. ఇలా నిల్వ చేసినప్పుడు, మిరపకాయలు దాదాపు ఒక నెల వరకు చెడిపోవు. మీరు వాటిని జిప్‌లాక్ బ్యాగ్‌లో ఉంచి లాక్ చేసినప్పుడు, అవి గాలి లేకుండా ఎక్కువ కాలం చెడిపోవు. న్యూస్‌పేపర్ వాడండి: జిప్‌లాక్ కవర్ లేకపోయినా కంగారు పడకండి. మీ దగ్గర జిప్‌లాక్ కవర్ లేకపోతే పర్వాలేదు. బదులుగా, న్యూస్‌పేపర్ వాడండి. ముందుగా, పచ్చి మిరపకాయల నుండి కాండం తీసి, కడిగి శుభ్రం చేసి, పొడిగా తుడవండి. తర్వాత వాటిని న్యూస్‌పేపర్‌లో చుట్టి ఫ్రిజ్ తలుపులో నిల్వ చేయండి. మీరు వాటిని ఒక గుడ్డలో చుట్టితే ఇంకా మంచిది.న్యూస్‌పేపర్ వాడండి: జిప్‌లాక్ కవర్ లేకపోయినా కంగారు పడకండి. మీ దగ్గర జిప్‌లాక్ కవర్ లేకపోతే పర్వాలేదు. బదులుగా, న్యూస్‌పేపర్ వాడండి. ముందుగా, పచ్చి మిరపకాయల నుండి కాండం తీసి, కడిగి శుభ్రం చేసి, పొడిగా తుడవండి. తర్వాత వాటిని న్యూస్‌పేపర్‌లో చుట్టి ఫ్రిజ్ తలుపులో నిల్వ చేయండి. మీరు వాటిని ఒక గుడ్డలో చుట్టితే ఇంకా మంచిది.పండిన మిరప పండ్లు: మీరు ఎక్కువ పచ్చి మిరపకాయలు కొన్న కూడా అవి కొన్నిరోజుల్లోనే చెడిపోతాయి. ఇలా జరగకుండా నిరోధించడానికి, మీరు మార్కెట్ నుండి పచ్చిమిర్చిని కొనుగోలు చేసేటప్పుడు, పండిన పండ్లను, కాయలను శుభ్రం చేసేటప్పుడు విడిగా వేరు చేయండి. పండిన మిరప పండ్లు: మీరు ఎక్కువ పచ్చి మిరపకాయలు కొన్న కూడా అవి కొన్నిరోజుల్లోనే చెడిపోతాయి. ఇలా జరగకుండా నిరోధించడానికి, మీరు మార్కెట్ నుండి పచ్చిమిర్చిని కొనుగోలు చేసేటప్పుడు, పండిన పండ్లను, కాయలను శుభ్రం చేసేటప్పుడు విడిగా వేరు చేయండి. తేమ లేని కంటైనర్: కొంతమంది పచ్చి మిరపకాయలను ఎక్కువసేపు పచ్చిగా ఉండకుండా కంటైనర్లలో నిల్వ చేస్తారు. అలా నిల్వ చేయాలనుకుంటే, నిల్వ చేయడానికి ఉపయోగించే కంటైనర్ శుభ్రంగా ఉండాలి. అది ప్లాస్టిక్ కంటైనర్ అయినా, ఎవర్‌సిల్వర్ కంటైనర్ అయినా, కంటైనర్ తేమ లేకుండా ఉండటం చాలా ముఖ్యం. మీరు దానిని ఫ్రిజ్‌లో ఉంచినా, తేమతో కూడిన కంటైనర్‌లో ఉంచితే, అది కుళ్ళిపోతుంది. తేమ లేని కంటైనర్: కొంతమంది పచ్చి మిరపకాయలను ఎక్కువసేపు పచ్చిగా ఉండకుండా కంటైనర్లలో నిల్వ చేస్తారు. అలా నిల్వ చేయాలనుకుంటే, నిల్వ చేయడానికి ఉపయోగించే కంటైనర్ శుభ్రంగా ఉండాలి. అది ప్లాస్టిక్ కంటైనర్ అయినా, ఎవర్‌సిల్వర్ కంటైనర్ అయినా, కంటైనర్ తేమ లేకుండా ఉండటం చాలా ముఖ్యం. మీరు దానిని ఫ్రిజ్‌లో ఉంచినా, తేమతో కూడిన కంటైనర్‌లో ఉంచితే, అది కుళ్ళిపోతుంది.

## ఒక్క జ్యూస్.. పుట్టెడు లాభాలు..



బొప్పాయి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. కానీ బొప్పాయి ఆకులు కూడా అంతే మేలు చేస్తాయని మీకు తెలుసా? బొప్పాయి ఆకుల రసం తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇది అనేక సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. బొప్పాయి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. కానీ బొప్పాయి ఆకులు కూడా అంతే మేలు చేస్తాయని మీకు తెలుసా?.. అవును.. బొప్పాయి ఆకుల రసం తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇది అనేక సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. బొప్పాయి ఆకుల రసం పోషకాలతో సమృద్ధిగా ఉండటమే కాకుండా, ఇందులో ఉండే ఎంజైమ్‌లు %-% యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడతాయి. బొప్పాయి ఆకులలో విటమిన్లు %ూ, దీ, జ, జు, ఖ%తోపాటు.. ఖనిజాలు కాల్షియం, సోడియం, భాస్వరం, పొటాషియం, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, పాపైన్, చైమోపాపైన్,, అసిటోజెనిన్లు వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడతాయి. డెంగ్యూ జ్వరం చికిత్సలో బొప్పాయి ఆకుల రసం చాలా ప్రభావవంతంగా పరిగణించబడుతుంది. డెంగ్యూ వచ్చినప్పుడు, శరీరంలో ప్లేట్‌లెట్ల సంఖ్య వేగంగా తగ్గడం ప్రారంభమవుతుంది. బొప్పాయి ఆకులలో ఉండే పపైన్, కైమోపాపైన్ వంటి ఎంజైమ్‌లు ప్లేట్‌లెట్లను పెంచడంలో సహాయపడతాయి. అంతేకాకుండా, ఈ రసం శరీర రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఇది కోలుకోవడాన్ని వేగవంతం చేస్తుంది. జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది బొప్పాయి ఆకుల రసం జీర్ణవ్యవస్థకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ఉండే ఎంజైమ్‌లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. గ్యాస్, ఆమ్లత్వం, మలబద్ధకం వంటి కడుపు సమస్యలను తొలగిస్తాయి. ఈ రసం ప్రేగులను శుభ్రపరచడంలో, జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. బొప్పాయి ఆకులలో విటమిన్ సి, విటమిన్ ఎ- యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ మూలకాలన్నీ శరీర వ్యాధులతో పోరాడే సామర్థ్యాన్ని పెంచడంలో సహాయపడతాయి. ఈ రసాన్ని క్రమం తప్పకుండా తాగడం వల్ల జలుబు - ఇతర ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు. బొప్పాయి ఆకుల రసం మధుమేహ రోగులకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే పదార్థాలు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి.. ఇది మధుమేహాన్ని నిర్వహించడం సులభం చేస్తుంది. బొప్పాయి ఆకుల రసం చర్మానికి చాలా మేలు చేస్తుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. ఇది ముడతలు, మొటిమలు, మచ్చలను తగ్గిస్తుంది. ఈ రసం చర్మాన్ని మెరుగుపరచడంలో ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. బొప్పాయి ఆకుల రసం కాలేయానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది కాలేయాన్ని నిర్విషీకరణ చేయడంలో సహాయపడుతుంది.. సిర్రోసిస్, కామెర్లు వంటి కాలేయ సంబంధిత వ్యాధులను నివారిస్తుంది. అంతేకాకుండా, ఈ రసం కాలేయం సరిగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది. బొప్పాయి ఆకులలో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్ నష్టం నుండి రక్షించడంలో సహాయపడతాయి. ఈ రసం శరీరంలోని విషాన్ని తగ్గించడం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇది క్యాన్సర్‌ను నయం చేయకపోయినా, నివారణలో ప్రభావవంతంగా ఉంటుంది. బొప్పాయి ఆకుల రసం జుట్టుకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీనిలోని పోషకాలు జుట్టును బలోపేతం చేస్తాయి.. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఈ రసం తల చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో, చుండ్రును తొలగించడంలో సహాయపడుతుంది. బొప్పాయి ఆకులను ఎలా తీసుకోవాలంటే..బొప్పయి ఆకులను రసంగా లేదా.. నీటిలో మరిగించి తాగొచ్చు.. అయితే.. బొప్పాయి రసాన్ని మితంగానే తీసుకోవాలి.. ఎక్కువగా తీసుకోకూడదు.. మీకు ఏమైనా సమస్యలుంటే.. తీసుకునే ముందు ఆరోగ్య నిపుణులను సంప్రదించండి..

# అతివృష్టి వర్షం వల్ల మృతి చెందిన బాలుడు, ఆదుకోవలసిన ప్రభుత్వం







వరంగల్ జిల్లా/క్రైమ్/ సంగెం మండలం / చింతలపల్లి/ అక్షరం న్యూస్

:వరంగల్ జిల్లా సంగెం మండలం చింతలపల్లి గ్రామనికి చెందిన వేల్పుల లచ్చులు యొక్క మనుమడు వేల్పుల నవదీప్ తండ్రి సాంబరాజు వయస్సు 11 సంవత్సరాలు బీసీ యాదవ కులము చెందిన పిల్లవాడు. హెల్లో హిం పాఠశాల లో ఐదవ తరగతి చదువుతున్నాడు. ఈరోజు స్కూల్ కి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉండి ఆటలు ఆడుకుంటూ ఇంటి ప్రక్కన ఉన్న దారి వెంట దుకాణం కు వెళ్లే క్రమంలో దారి ప్రక్కనే గల పొరుగింటి వారైనా బన్న రమేష్ బాత్రూం గోడ అకాల వర్షం కారణం వల్ల కూలి పిల్లవాని మీద పడడం జరిగింది. తలకు తీవ్ర రక్తస్రావం జరగడం వల్ల తన తండ్రి అయిన సాంబరాజు తన సొంత వాహనంలో వరంగల్ హాస్పటల్ కు తరలించే క్రమంలో మరణించాడం జరిగింది. ఈ విషయము తెలుసుకున్న సంగెం ఎస్సై వంశీకృష్ణ ఘటన స్థలానికి చేరుకొని తన తాత అయినా వేల్పుల లచ్చులు ఇచ్చిన సమాచారం ప్రకారం గా విషయాన్ని తెలుసుకొని పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజిమ్ మార్చురికి పంపించడం జరిగింది. ఘటన గురించి పూర్తి విషయాలు తెలవలసి ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీకి తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్ /నవంబర్-01(అక్షరం న్యూస్)

న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయిపై దాడి చేయడాన్ని నిరసిస్తూ శనివారం ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరగబోయే దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీకీ ముస్తాబాద్ నుండి ఎంఆర్పిఎస్ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయిపై దాడికి పాల్పడిన మతోన్మాద న్యాయవాదిని అరెస్టు చేయకపోవడం సిగ్గుచేటుఅన్నారు. స్వతంత్ర భారతదేశంలో సీజేఐ పైన జరిగిన దాడిని దేశంలోని దళితుల మీద దాడిగానే భావిస్తున్నామని, దళితులు అత్యున్నత స్థానంలో ఉంటే ఓర్వలేని శక్తులు దేశంలో ఎక్కువవుతున్నాయని వాటిని ఖండించడానికి, ఇకపైన ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తరలి వెళ్లిన వారిలో ముస్తాబాద్ గ్రామము ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల బుచ్చయ్య ఉపాధ్యక్షులు కొల్లూరి నాగరాజు, సీనియర్ నాయకులు సుంచు మల్లయ్య, నాయకులు ఎడ్ల వెంకటయ్య, మల్యాల దేవయ్య, ముక్క నర్సయ్య, సుంచు మల్లేష్, సుంచు విజయ్. తదితరులు వెళ్లారు

## ప్రభుత్వ విధానాలను నిరసిస్తూవిద్యార్థుల భిక్షాటన

- పేద విద్యార్థుల భవిష్యత్తుతో చలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం.
- 8000 కోట్లు పైబిలుక ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి. ఎస్ఎఫ్ఐ..
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్.



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ నవంబర్ 1 /అక్షరం న్యూస్ :

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భద్రాచలం పట్టణ%శీ% లో రాష్ట్ర ప్రభుత్వా విధానాలను నిరసిస్తూ ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు భిక్షాటన చేస్తూ నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ మాట్లాడుతూ ఎంతోమంది పేద విద్యార్థులు చదువుకుంటున్నటువంటి కాలేజీలలో 8 వేల కోట్లకు పైగా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులను కాలేజీ యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన కనీసం విద్యార్థుల సమస్యలపై స్పందించే అవకాశం లేదా? ఇలాంటి పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే చూస్తున్నాం అని అన్నారు. మా ఫీజులు మాకు చెల్లించండి అని విద్యార్థులు 31వ తారీకు బంద్ నిర్వహించగా విద్యాసంస్థలపై విజిలెన్స్ దాడులు చేస్తామని బెదిరించటం దుర్మార్గపు చర్య అని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. ముగ్గురు మంత్రులు ఉన్నా ఉమ్మడి ఖమ్మంలో జిల్లాలో కనీసం విద్యార్థుల సమస్యలు తీర్చేందుకు ఆలోచన కూడా చేయట్లేదు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు అని కొప్పుల రవీందర్ అన్నారు. తక్షణమే స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేశారు. లేనియెడల ఎమ్మెల్యే ఇళ్లను మంత్రుల ఇళ్ళను ముట్టడిస్తామని అలాగే ఐ టి డి ఎ పిఓ కార్యాలయం కలెక్టర్ కార్యాలయం లను ముట్టడి చెయ్యటానికి సిద్ధపడతామని హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి పెండింగ్ ఫీజు స్కాలర్షిప్స్ రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి ఫీజు బకాయిలతో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలి సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఫీజులను డిమాండ్ చేస్తూ వసూళ్లు చేస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని రవీందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం చందు వర్ధన్, భరత్,సాయికుమార్ , రమ్య ,స్వాతి, సుమ, కావ్య శ్రీ, మేఘన, తదితరులు పాల్గొన్నారు.

## నేడు 3 యూనిట్లలో ఎన్టిపిసి విద్యుత్తు ఉత్పత్తికి సన్నాహాలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి రామగుండంలో గత వారం రోజులుగా విద్యుత్ ఉత్పత్తి నిలిపివేసిన ఐదు యూనిట్లకు గాను ఆదివారం మూడు యూనిట్లలో తిరిగి విద్యుత్ ఉత్పత్తి చేయడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా విద్యుత్తు డిమాండ్ పడిపోవడంతో గత వారం పది రోజులుగా ఎన్ టి పి సి రామగుండంలో దాదాపు నాలుగు నుంచి ఐదు యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేశారు. నిలిపివేసిన యూనిట్లలో 500 మెగావాట్ల నాలుగో యూనిట్ 6 యూనిట్, ఏడవ యూనిట్లో ఆదివారం సాయంత్రం కల్లా విద్యుత్ ఉత్పత్తి జరిగే అవకాశాలున్నాయి. శనివారం 500 మెగావాట్ల 5 యూనిట్ , 200 మూడో యూనిట్ లో మాత్రమే విద్యుత్పతి జరుగుతుంది. ఆదివారం నుంచి మూడు యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి జరుగుతుండగా 200 మెగావాట్ల రెండు యూనిట్లు ఇంకా షట్ డౌన్ లోనే ఉంటాయి. కాగా అక్టోబర్ మాసంలో ఎక్కువ రోజులు వివిధ యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి లేకపోవడంతో పిఎల్ఎఫ్ దారుణంగా పడిపోయింది 52 శాతం పిఎల్ఎఫ్ నమోదైనట్టు తెలిసింది. నవంబర్ మాసంలోనైనా అన్ని యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి జరగాలని ఉద్యోగులు ఆకాంక్షిస్తున్నారు

## రెండవ రోజు శిక్షణ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సభ్యులు



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్1/ అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని మహిళా సమాఖ్య కార్యాలయంలో రెం డవ రోజు శిక్షణలో భాగంగామండల సమా ఖ్యఅధ్యక్షురాలుపావనిఆమోదించిన అం శాలపై ఆయా గ్రామాల గ్రామ సమాఖ్య మ హిళా అధ్యక్షురాలు మహిళా సమాఖ్య స భ్యులు చర్చించారు ఈ సమావేశంలో ఏ పీఎం రామ్ నారాయణ గౌడ్ మాట్లాడాతూ నిర్వహణహాజరుపుస్తక నిర్వహణరికార్డు ల భద్రత కార్యాలయాల ఏర్పాటు కార్యాల యాలనిర్వహణ5 కమిటీలను ఏర్పాటు చే సుకోవాలని అన్నారు బ్యాంక్ లింకేజ్ క మి టీపర్యవేక్షణ కమిటీజండర్ కమిటీఆస్తుల పరిశీలన కమిటీఅప్పుల రికవరీ కమిటీ పై కమిటీల పనితీరుపైన పూర్తి అవగాహన చే స్తూప్రభుత్వ కార్యక్రమాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలనిఅర్హులకు వాటి ఫలితా లు అందేవిధంగా సమాఖ్య అధ్యక్షురాలు కృషి చేయాలని ఇట్టి విషయాల పైన ఆరు మసాల వరకు ఫాలోప్ చేయడం జరుగు తుందని తెపిపారు ఈశిక్షణ కార్యక్రమంలో సిఆర్ పిలు శోభరాణినాగశ్రీ వివిధ గ్రామ సంఘాల పదాది కారులు సీసీలు సుజాత సంధ్య పోచవ్వ రమేష్ గౌడ్ గోపాల్ మండ ల సమాఖ్య అకౌంటెంట్ మహేష్ తదితరు లు పాల్గొన్నారు

## 2016 దివ్యాంగుల చట్టం పోస్టర్ ఆవిష్కరించిన భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ శివ నాయక్



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ నవంబర్ 1/ అక్షరం న్యూస్

పట్టణంలోని కోర్టు ప్రాంగణం నందు భద్రాద్రి ఫిజికల్ హ్యాండీక్యాప్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఊటుకూరి సాయిరాం ఆధ్వర్యంలో దివ్యాంగుల చట్టం 2016 చట్టాలపై భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీశివ నాయక్ గారి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ శివనాయక్ మాట్లాడుతూ 2016 దివ్యాంగులు చట్టంలో దివ్యాంగులకు అనేక రకాల చట్టాలు పొందుపరచడం జరిగిందని సమాజంలో స్వయం ఉపాధి ద్వారా సొంత కాళ్ళ మీద నిలబడి వ్యాపారాలు చేసుకుంటూ ఉన్నత స్థాయికి ఎదుగుతున్న దివ్యాంగులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించే విధంగా కృషి చేయాలని తెలిపారు 2016 దివ్యాంగుల చట్టం 92/%ూ% ప్రకారం దివ్యాంగులను కించపరిచిన అవయవలోపాలతో కించపరిచిన దివ్యాంగులను గాయపరిచిన దివ్యాంగుల పరికరాలు ధ్వంసం చేసిన దివ్యాంగులపై పెత్తనం చేసిన దివ్యాంగులను లైంగికంగా వాడుకున్న రెండేళ్ల నుండి ఐదు సంవత్సరాల జైలు శిక్ష 5 లక్షల వరకు జరిమానా విధించబడునని తెలిపారు దివ్యాంగులకు ఎటువంటి అన్యాయం జరిగిన నేరుగా పోలీస్ స్టేషన్లో కంప్లీట్ చేయవచ్చని పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ తీసుకొని పక్షంలో ప్రతి శనివారం కోర్టు నందు దివ్యాంగుల సమస్యపై ఫిర్యాదు తీసుకొని చట్టపరంగా న్యాయం చేస్తామని తెలిపారుఈ కార్యక్రమంలో సెక్రటరీ అన్నం సత్తిబాబు సామాజిక ఉద్యమకారుడు ఎమ్మార్పీఎస్ మాజీ నాయకుడు అలవాల రాజా పెరియర్ ఆటో జేఏసీ అధ్యక్షుడు మర్మం శంకర్ బ్లైండ్ జిల్లా అధ్యక్షుడు మిట్టపెల్లి నరేంద్ర పుప్పాల రమేష్ లక్ష్మయ్య నానిపెల్లి శ్రీనివాస్ ఆనందు చైతన్య పిలక రెడ్డి రామ రుద్రయ్య బుద్ధ శ్రీను జీవన్ శ్యామల కొండ రెడ్డి కట్ట పెద్దబాబు అధ్యక్షులు సామాజిక బ్లడ్ డొనేట్ నాగరాజు మానవ హక్కుల సంఘం కార్యదర్శి క్రిష్ణ శ్రీనివాస్ వాల్మీకి జ్యోతి రమాదేవి జ్యోతి, కృష్ణకుమారి ఉష బోసిపాక జయమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కష్టం వస్తే కదలి వచ్చేవారే కమలా రాజశేఖర్

- సేవాగుణంలో వారికి వారే సాటి
- సామాజిక ఆధ్యాత్మిక , ఆరోగ్య కార్యక్రమాలలో ముందడుగు
- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కమల రాజశేఖర్ జన్మదిన వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం/ దుమ్ముగూడెం/ నవంబర్ 1 /అక్షరం న్యూస్ : సొంత లాభం కొంత మానుకుని పురుగు వారికి పాటుపడవోయ్ అన్నాడు ఓ మహాకవి... ఈ విధానాన్ని తూచా తప్పకుండా పాటించే కమల రాజశేఖర్ దంపతులు, సామాజిక, ఆధ్యాత్మిక ఆరోగ్య కార్యక్రమాలలో ఎదుటివారికి సాయం అందించడంలో ముందుంటారు. ఆది నుంచి సేవ తత్పరత కలిగిన ఈ దంపతులు అదే సేవా గుణంతో ముందుకు వెళుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల భద్రాచలం లయన్స్ క్లబ్ అధ్యక్షురాలి గా బాధ్యతలు చేపట్టిన కమల రాజశేఖర్ తన వంతుగా లయన్స్ క్లబ్ ద్వారా నిరుపేదల కష్టకాలంలో అండగా నిలుస్తూ ఏజెన్సీలో విస్తృత సేవలు అందిస్తున్నారు. కమలా రాజశేఖర్ జన్మదిన వేడుకలను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు కమల రాజశేఖర్ దంపతులను శాలువాతో సత్కరించి పూల బొకేలు అందజేసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ రామలింగం, సభ్యులు సత్తిబాబు, సూర్యనారాయణ, ఉమా శంకర్ నాయుడు, ఆడ బాల వెంకటేశ్వరరావు, బండారు శరత్ బాబు, గంట కృష్ణ , తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పూదోట సూరిబాబు తదితరులు ఉన్నారు.

## జాతీయ బీసీసంక్షేమసంఘంమండల అధ్యక్షుడిగా: జక్కుల సంతోష్ కుమార్



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్1/ అక్షరంన్యూస్:

బీసీ వర్గాల అభ్యున్నతి సం క్షేమం కోసంకృషిచేస్తున్న జాతీయ బీసీ సం క్షేమసంఘంజిల్లాఅధ్యక్షుడుచింతల శంకర్ నేతఎల్లారెడ్డి మండలఅధ్యక్షుడిగా జక్కుల సంతోష్ కుమార్ నునియమించారు ఈమే రకు ఆయన నియామక పత్రాన్ని శనివారం సంతోష్ కుమార్ కు అందజేశారు.ఈ సంద ర్భంగా చింతల శంకర్ నేత మాట్లాడుతూ బీసీవర్గాల అభివృద్ధి కొరకు గ్రామస్థాయి నుండిపోరాడేసంతోష్ కుమార్ లాంటియు వ నాయకులఅవసరంఉందని ఆయన సం ఘాన్ని మరింత బలపరుస్తారనిఆశాభావం వ్యక్తం చేశారు ఈసందర్భంగా నూతన అ ధ్యక్షుడు జక్కులసంతోష్ కుమార్ (వెల్లు ట్ల) మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం తనపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ అవకాశాన్ని ప్రజాసేవకు వేదికగామా ర్చుకుంటానని ఎల్లారెడ్డి మండలంలోని ప్ర తి బీసీ కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చే రేలా కృషిచేస్తానని తెలిపారుఈ నియామ కంతో ఎల్లారెడ్డి మండలంలో బీసీ సంక్షేమ కార్యక్రమాలకు కొత్త దిశ లభించనున్నద నేఆశాభావంవ్యక్తం చేశారు

# 600 మందికి ఉచితంగా కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం

**• ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ నవంబర్ 1/ అక్షరం న్యూస్ : ఐఆర్సిఎస్ రక్తనిధి కేంద్రంకు ఆరోగ్యశ్రీ పథకం వర్తింపు తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా రోగులు సద్వినియోగం చేసుకోవాలి.

అంధత్వ నివారణకు, గిరిజన సంక్షేమం మారుమూల ప్రాంతాల్లో వైద్య సదుపాయం అందించడం కొరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం, లయన్స్ క్లబ్ జటావు, వికాస తరంగిణి, ఎన్.ఆర్.ఐ. వాసవి అసోసియేషన్ యుఎస్ఏ వార్ల అధ్వర్యంలో 'పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరములో ఎంపికైన 600 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, కంటి అద్దాలను తయారు చేయించి, రెండు బ్యాచ్లుగా కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం చేపట్టగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కార్యక్రమాన్ని కలెక్టర్ కార్యాలయంలో ప్రారంభించి పలువురు రోగులకు కళ్ళ అద్దాలను అందించగా, నేడు ఈ కార్యక్రమం భద్రాచలంలోని ఐఆర్సీఎస్ రక్తనిధి కేంద్రంలో కొనసాగించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాలను నిర్వహించిన స్వచ్ఛంద సంస్థల సేవలను అభినందించినారు. పుట్టుకతో వచ్చిన సికిల్సెల్ ఎనిమియా, తలసేమియా వ్యాధి చికిత్సకు ఐఆర్సిఎస్ రక్తనిధి కేంద్రమునకు ఆరోగ్యశ్రీ పథకం వర్తిస్తుందని, బాధితులకు ఉచితంగా మందులు, పౌష్టికాహారం, రవాణా ఖర్చులు, పరీక్షలు ఆరోగ్యశ్రీ పథకంలో అందిస్తున్నారని ఈ అవకాశాన్ని బాధితులు ఉపయోగించుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో భాగంగా డా. ఎస్. ఎల్. కాంతారావు డిస్ట్రిక్ కో-ఆర్డినేటర్, ప్రోగ్రాం చైర్మన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ శ్రీజితేష్ వి. పాటిల్ వారి సహకారం, అనుమతితో మరియు ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ బి. రాహుల్ సహకారం కంటి శస్త్ర చికిత్సా శిబిరములు నిర్వహించినామని, ఆరోగ్యశ్రీ పథకం రక్తనిధి కేంద్రమునకు వర్తింపజేయబడిందని, వారికి ధన్యవాదాలు తెలిపినారు. 168 మారుమూల గ్రామాల నుండి పేద రోగులు హాజరై పరీక్షలు చేయించుకుని పూర్తి కంటి చూపును పొందినారని డా. ఎస్. ఎల్. కాంతారావు , తెలిపినారు. ఈ కార్యక్రమంలో డా. ఎస్. ఎల్. కాంతారావు బఆర్సిఎస్ జిల్లా కోఆర్డినేటర్, వై. సూర్యనారాయణ, జి.రాజారెడ్డి, డాఎఎ పి.ఎస్.ఆర్. చంద్రప్రసాద్, వి. కామేశ్వరరావు, జి.సంజీవరావు, ఆదినారాయణ, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి మునిసిపల్ కేంద్రంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన నాయకులు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ నవంబర్ 1/ అక్షరంన్యూస్

:ఎల్లారెడ్డి మునిసిపల్ కేం ద్రంలో నెలకొన్న పలు సమస్యలను శనివా రం స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లినట్లుకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుకురుమ సాయిబాబా తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంలోని 2వవార్డులో అమృత్ పథకంకింద కొనసాగుతున్న పను లు నీటిసరఫరా డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో కలిగే ఇబ్బందులు సిసి రోడ్ల సమస్య గురించి ఎమ్మెల్యేకు వివరించడం జరిగిందన్నారు స్థానిక ప్రజల సౌకర్యార్థం తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకో వాలని ఎమ్మెల్యేకువిజ్ఞప్తిచేశారు సానుకూ లంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సమ స్యలను పరిష్కరించి మున్సిపల్ కేంద్రాన్ని సుందరంగా తీర్చిదిద్దుటకు ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్మ శ్రీకాంత్ విద్యాసా గర్ తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ సిటిజన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసీ మెంబర్ లకు ఘన "సన్మానం"

**• ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మీనారాయణ**



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ నవంబర్ 1 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఇటీవల జరిగిన ఎన్నికలలో రాజన్న సిరిసిల్ల జిల్లా సీనియర్ సిటిజన్ శాఖ నుండి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జనపాల శంకరయ్య, కార్యదర్శిగా శ్రీరామరాజు, ఈసీ మెంబర్గా అహంకారపు జ్ఞానోబా, ఎన్నికైన సందర్భంగా సిరిసిల్లలో వస్త్ర వ్యాపార సంఘ భవనంలో సీనియర్ సిటిజన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు చేపూరి బుచ్చయ్య అధ్యక్షతన ఘనంగా సన్మానించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ జనపాల శంకరయ్య రాష్ట్ర కార్యవర్గానికి ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం గొప్ప పరిణామమని వయోవృద్ధుల కోసం డే కేర్ సెంటర్ త్వరలో ప్రారంభిస్తామని అంతేకాకుండా నడవడానికి ఆసరా నిచ్చే స్టిక్కులను వినికిడి లోపం జరిగిన వాళ్లకు చెవిలో పెట్టుకునే మిషన్లను అప్లై చేసుకున్న వారికి అందించడానికి సంసిద్ధంగా ఉన్నామని అన్నారు. ముఖ్య సలహాదారు నారాయణ మాట్లాడుతూ జనపాల శంకరయ్య అన్ని రంగాల్లో కృషి చేసినట్టువంటి వ్యక్తి అని మంచి సౌమ్యుడని కొనియాడారు. ఉపాధ్యక్షులు ఎనుగుల ఎల్లయ్య మాట్లాడుతూ జనపాల శంకరయ్య ఎన్నిక కావడం అందరికీ హర్ష దాయకమని అన్నారు. డాక్టర్ జలపాల శంకరయ్య మాట్లాడుతూ నాకు సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర కార్యవర్గం ఎన్నికకు ఎలక్షన్ అధికారిగా రాష్ట్ర శాఖ నియ మించిందని అందుకు నోటిఫికేషన్ జారీ చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వయోవృద్ధుల సేవలో ముందుంటా నని మానవ సేవే మాధవ సేవగా నడుచుకుంటానని అలాంటి స్వభావం ఉన్న వాళ్లే కార్యవర్గ సభ్యులు ఉంటే బాగుంటుందని సూచించారు. కార్యక్రమా నంతరం డాక్టర్ జలపాల శంకరయ్య అంకారపు జ్ఞానోబా లను జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మీనారాయణ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి దొంత దేవదాస్, గజ్జల్లి రామచంద్రం, గజవాడ కైలాసం మరియు కార్యవర్గ సభ్యులు సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు .

# ఏకోపాధ్యాయ పాఠశాలలకు వెంటనే నిధు లు కేటాయించాలి

**•టీటీయు కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు: ఎండి ముజీబుద్దిన్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ నవంబర్ 1/అక్షరంన్యూస్

:ఏకోపాధ్యాయ పాఠశాలల కు వెంటనే నిధులు మంజూరు చేయాలని రాష్ట్రప్రభుత్వాన్నితెలంగాణటీచర్స్ యూ నియన్ నాయకులు శనివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టిటియు కామారె డ్డి జిల్లా అధ్యక్షుడు ఎండి ముజిబుద్దిన్ జి ల్లా ప్రధాన కార్యదర్శి కాంబ్లె గోపాల్ ఆర్గనై జింగ్ సెక్రెటరీ పాండే శ్రీనివాసులతో కలిసి ఒక ప్రకటన విడుదలచేశారురాష్ట్ర వ్యాప్తం గాఒకటినుంచి10మంది విద్యార్థులు చదు వుతున్న ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశా లలకు మొదటి విడత 50 శాతం కాంపోజి షన్ స్కూల్ గ్రాంట్ నువిడుదల చేయక పో వడంశోచనీయమన్నారునిధులు విడుదల చేస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ పాఠశాలల ఖాతాల్లోమాత్రం ఇప్పటికీ నిధు లుజమకాలేవని పేర్కొన్నారుపాఠశాలవి ద్యాశాఖ సంచాలకులు వెంటనే స్పందించి స్కూలు గ్రాంట్ ను విడుదల చేసేందుకు చ ర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# తుదిశ్వాసవరకు పార్టీ విస్తరణకు కృషి చేసిన ఖాదర్ బాబు

**• ఖాదర్ బాబు ఆశయాల సాధనే లక్ష్యంగా పార్టీ శ్రేణులు శ్రమించాలి సీపీఐ జిల్లా కార్యదర్శి : ఎస్.కె.సాబీర్ పాషా**

**• ఘనంగా ఉప్పుశెట్టి ఖాదర్ బాబు 8వ వర్ధంతి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ నవంబర్ 01/అక్షరం న్యూస్: పేద ప్రజలు, కార్మికులతో మమేకమై తన తుదిశ్వాస వరకు వారి అభ్యున్నతి కోసం శ్రమించిన ఉప్పుశెట్టి ఖాదర్ బాబు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే.సాబీర్ పాషా పేర్కొన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా సమితి సభ్యులు, ప్రముఖ న్యాయవాది, మాజీ మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉప్పుశెట్టి ఖాదర్ బాబు 8వ వర్ధంతిని శనివారం సీపీఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాల్వంచలోని రాజీవ్ గాంధీ కూరగాయలు మార్కెట్ లో ఖాదర్ బాబు స్మారక స్థూపం వద్ద పార్టీ అరుణ పతకాన్ని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం ఆవిష్కరించారు. అనంతరం ఎస్.కే.సాబీర్ పాషా స్మారక స్థూపానికి పూలమాలవేసి మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ నేతగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఖాదర్ బాబు అంచలంచలుగా జిల్లాస్థాయి నేతగా, పేదల నాయకుడిగా ఎదిగారని, సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారం కోసం అనునిత్యం శ్రమించే వాడని, పాల్వంచ ప్రాంత ప్రజలను కమ్యూనిస్టు ఉద్యమాల వైపు మళ్లించి పార్టీ విస్తరణలో ప్రముఖ పాత్ర పోషించాడని కొనియాడారు. ఖాదర్ బాబు లేనిలోటు వ్యక్తిగతంగా తనకు బాధాకరమని



బాబుతో ఉన్న స్మృతులను గుర్తుచేశారు. పాల్వంచ మున్సిపాలిటీ ప్రజాప్రతినిధిగా, న్యాయవాదిగా, ప్రజా నాయకుడిగా పాల్వంచ ప్రాంతంలో చెరగని ముద్ర వేసుకున్న ఖాదర్ బాబు ఆశయాలను సాధించిన నాడే ఆయనకు ఘనమైన నివాళు లర్పించిన వారు అవుతామని, నాయకులు కార్యకర్తలు ఈ బాధ్యతలు స్వీకరించి ఆయన ఆశయాలను సాధించాలని కోరారు. ఆయన ఉద్యమస్ఫూర్తిని కొనసాగిస్తూ నిత్యం ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్మించాలని తద్వారా పాల్వంచ ప్రాంతంలో సిపీఐని అగ్రస్థానంలో నిలపాలని కోరారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఖాదర్ బాబు కుమారుడు జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, సీపీఐ జిల్లా నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, వి పద్మజ, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావు, ఖాదర్ బాబు, ఉప్పుశెట్టి సునీల్, న్యాయవాది యాస యుగెంధర్, మౌనిక, ప్రజాసంఘాల నాయకుల శనగారపు శ్రీనివాసరావు, డీ చెన్నయ్య, నరహరి నాగేశ్వరరావు, మనం వెంకన్న, నాగమల్ల సత్యనారాయణ, చేరాలు, అరవింద్, సంజీవరావు, గోపాల్, రవి, కిరణ్, వెంకట్ రెడ్డి, అల్లి వెంకటేశ్వర్లు, రాము, శ్రీను మరియు ప్రజాసంఘాలు నాయకులు, కార్యకర్తలు, ఖాదర్ బాబు అభిమానులు పాల్గొన్నారు.

# పీకే రామయ్య కాలనీ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎన్టిపిసి ఈడి చందన్ కుమార్ సమంతలి





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటోవ డివిజన్ పీకే రామయ్య కాలనీ లోని ప్రభుత్వ పాఠశాల లో గత కొద్ది రోజుల క్రితం స్కూల్లో చదివే చిన్నారులు మధ్యాహ్న భోజనాలు చేయడం కోసం ఎన్ టి పి సి,సిఎస్ఆర్ నిధులతో డైనింగ్ హాల్ నిర్మాణం పూర్తి చేశారు. శనివారం సాయంత్రం ఎన్ టి పి సి ఈడి చందన కుమార్ సమంత, ఏజీఎం హెచ్ఆర్ విజయ్ కుమార్ సిగ్దర్ పీకే రామయ్య కాలనీలోని పాఠశాలను సందర్శించారు. డైనింగ్ హాల్లో పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకటవ డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ వారికి స్వాగతం పలికారు. అనంతరం మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ ఎన్టిపిసి ప్రభావిత పికె రామయ్య కాలనీ లో గత కొద్దిరోజుల క్రితం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఎన్ టి పి సి,సి ఎస్ ఆర్ నిధులతో పికె రామయ్య కాలనీ ప్రభుత్వ స్కూల్ లో చదువుతున్న చిన్నారులు మధ్యాహ్న భోజనం చేయడం కోసం సుమారుగా 20 లక్షల రూపాయలతో డైనింగ్ హాల్ నిర్మాణం చేయడం జరిగిందని డైనింగ్ హాల్ ను పరిశీలించిన ఎన్టిపిసి ఈడి చందన్ కుమార్ సమంత ఏజీఎం బిజె సిక్దర్ ను,మరియు సిఎస్ ఆర్ అధికారులను అభినందించారని పిల్లలు కూర్చొని భోజనం చేయడానికి డైనింగ్ హాల్ లో టేబుల్స్ మరియు కుర్చీలు ఏర్పాట్లు చేస్తమని వీటితో పాటు పిల్లలు ఆడుకోవడానికి స్కూల్ గ్రౌండ్ లో ఆట వస్తువులు ఏర్పాటు చేస్తామని స్కూల్ బిల్డింగ్ కు నూతన కలర్స్ వేసి బిల్డింగ్ ను అందంగా తీర్చి దిద్దుతామని, తొందర్లోనే పనులు పూర్తి చేసి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా డైనింగ్ హాల్ ను ప్రారంభోత్సవం చేసి పిల్లలకు అందుబాటులోకి తెస్తామని ఎన్టిపిసి ఈడి చందన్ కుమార్ సమంత హామీ ఇచ్చారని మడిపెల్లి మల్లేష్ తెలిపారు స్కూల్ సందర్శనకు వచ్చిన ఈడి చందన కుమార్ సమంత కి మరియు హెచ్ఆర్ ఏజీఎం బిజయ్ కుమార్ సిక్దర్ కి ఇతర అధికారులకు ఒకటవ డివిజన్ ప్రజలందరి తరఫున మరియు స్కూల్ పిల్లల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మడిపెల్లి మల్లేష్ అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ టి పి సి,హెచ్ఆర్ ఏజీఎం బిజయ్ కుమార్ సిక్ధార్ ఎల్ఆర్ఎస్ రెడ్డి,ఆశిష్ వాంకిడే తో పాటు సి ఎస్ ఆర్ అధికారులు కార్తీక్.డివిజన్ సోషల్ మీడియా నాయకులు గుర్రాల మల్లేష్ యాదవ్, కాలని వాసులు పాల్గొన్నారు

## దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనకు తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు



జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) నవంబర్ 01:

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ శనివారం హైదరాబాదు లో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరస న ప్రదర్శనకు రఘునాథపల్లి మండల ఎమ్మార్పీఎస్,అను బంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లడం జరిగింది. హైదరాబాద్ కు తరలివెళ్లిన వారిలో ఎమ్మెస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి జెరిపోతుల సుధాకర్, కోడిడేటి కుమార్,వీహెచ్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్,ఎంఎస్పి జిల్లా నాయకు లు మచ్చ అబ్బయ్య,పుప్పాల రాజు,జెరిపోతుల రవీందర్,ఆరూరి దయాకర్,మచ్చ అఖిల్, జెరిపోతుల సతీష్,,గ్యాదరి అశోక్,మచ్చ నిఖిల్, మహేష్, అనిల్ తదితరులు ఉన్నారు.

# కోర్టు కేసులలో ఫోరెన్సిక్ సాక్ష్యం దే కీలకపాత్ర

**ఫోరెన్సిక్ సైన్స్‌పై న్యాయవాదులకు అవగాహన తప్పనిసరి జిల్లా న్యాయమూర్తి పి.వసంత్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 01/అక్షరం న్యూస్ : కోర్టు కేసులలో ఫోరెన్సిక్ సాక్ష్యం అనేది కీలకపాత్ర పోషిస్తుందని, న్యాయవాదులు దానిపై పక్కా అవగాహన కలిగి ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయమూర్తి శ్రీ పి. వసంత్ తెలిపారు. శనివారం జిల్లా న్యాయవాదుల లైబ్రరీ హాల్‌లో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ.ఎల్.పీ.ఏ) ఆధ్వర్యంలో "కోర్టు కేసులలో ఫోరెన్సిక్ సాక్ష్యం ప్రాముఖ్యత" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన వక్తగా పాల్గొన్న ప్రో-బ్లాక్ డైరెక్టర్ శ్రీ మోహన్ ఎర్రగోళ్ల మాట్లాడుతూ,. భారత సాక్ష్య చట్టంలో ఫోరెన్సిక్ సైన్స్‌కు ఉన్న ప్రాధాన్యతను వివరిస్తూ, నేటి రోజుల్లో ఫోరెన్సిక్ పరిశోధనల అవసరం మరింత పెరిగిందని తెలిపారు. న్యాయవాదులు ఈరంగంలో నేర్చుకోవాల్సిన నైపుణ్యాలను ప్రస్తావిస్తూ పాలిగ్రఫీ టెస్ట్,ఫింగర్ ప్రింట్ అనాలసిస్, నార్కో అనాలిసిస్,హ్యాండ్ రైటింగ్ అనాలసిస్,సంతకం ధృవీకరణ వంటి అంశాల్లో పూర్తి సవివరమైన అవగాహన కల్పించారు. ఈ సదస్సుకు విశిష్ట అతిథులుగా అదనపు జిల్లా జడ్జి శ్రీమతి ఎస్.సరిత, న్యాయమూర్తులు శ్రీ ఎం. రాజేందర్,కె.కిరణ్‌కుమార్,శ్రీమతి కె.కవిత,శ్రీమతి కె.సాయిశ్రీ, స్పెషల్ జ్యుడిషియల్ సెంకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు తదితరులు హాజరయ్యారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఐ.ఎల్.పీ.ఏ జిల్లా కన్వీనర్లు జే.గోపికృష్ణ, సుంకర భానుప్రియ, సీనియర్ న్యాయవాదులు పోసాని రాధాకృష్ణమూర్తి, జే.శివరామ్ ప్రసాద్,విజయ్ భాస్కర్ రెడ్డి, పి.నాగేశ్వరరావు,గంట వీరభద్రం,కిలారు పురుషోత్తం,గాజుల రామమూర్తి, బి.చిరంజీవి,నల్లమల ప్రతిభ, లక్ష్మీ సరిత,కాసాని రమేశ్, సహానజు పర్వీన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అడపాల మహాలక్ష్మి,యెర్రా కామేష్,సాధిక్ పాషా,ఎర్రపాటి కృష్ణ,మారపాక రమేష్, అంబటి రమేష్, దొడ్డా సామంత్, మేకల దేవేందర్, పాల రాజశేఖర్, పగిడిపల్లి శ్రీకాంత్, వడ్లకొండ హరిప్రసాద్, ఇందిరా ప్రియదర్శిని, బేబీ షామిలి, దారావత్ రాధాకృష్ణ, యాస యుగేందర్ తదితర న్యాయవాదులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609